


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## డీజే వాహనాలపై ఆంక్షలు వద్దు

- గణేష్ వేడుకల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

- హోంమంత్రి, డీజీపీకి మంత్రి లోకేష్ విజ్ఞప్తి

6










# ఎన్డీయే ఐక్యతే దేశానికి బలం

- మోదీ నాయకత్వంలో భారత్ అన్‌స్టాపబుల్
- దేశ ప్రయోజనాల కోసం అండగా నిలవాలి
- వీకేఎస్... ఇదే మన దేశ అభివృద్ధి మంత్రం
- అయోధ్య రామమందిరం కల నిజం చేశారు
- ఆపరేషన్ సింధూర్‌తో భారత్ సత్తా చాటారు
- నదుల అనుసంధానం మోదీతోనే సాధ్యం
- వారణాసి సేవా సంకల్ప్ అభియాన్ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తేజపూరిత ప్రసంగం
- రక్షణ మంత్రి ఫిదా... వెరీ వెల్ అంటూ ప్రశంసలు
- చప్పట్లతో మార్మోగిన రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్
- కాశీ విశ్వనాథుని ఆలయంలో కేంద్రమంత్రులు, యూపీ సీఎంతో కలిసి బాబు ప్రత్యేక పూజలు

2

ప్రపంచం ముందు భారత్‌ను తిరుగులేని శక్తిగా నిలబెట్టడా నికి కారణం ప్రధాని మోదీ..రైట్ టైమ్-రైట్ లీడర్ మోదీ దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు.. ఎన్డీయే ఐక్యతే దేశానికి బలం.. దేశ ప్రయోజనాల కోసం మోదీకి అండగా నిలవాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానం, 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని వారణాసి లో నిర్వహించిన వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్ యాత్రలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని సందేశమిచ్చారు. 2.20 లక్షల స్టార్టప్‌ల ద్వారా యువతే ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకున్నారంటే మోదీ దూరదృష్టి కారణం.. నారీ శక్తి అధినియం ద్వారా చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు ఇవ్వబోతున్నారు.. ఇది గేమ్ ఛేంజర్ కాబోతోందని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ధీటైన జవాబుతో భారత్ శక్తిని ప్రపం చానికి చాటి చెప్పారని ప్రశంసించారు. దేశాభివృద్ధి, ఆత్మనిర్భరత అనేదే మన లక్ష్యం. సుస్థిరత వల్లే ఇది సాధ్యమవుతుంది. నదుల అనుసంధానం జరిగితే భారత్ అన్‌స్టాపబుల్ అవుతుందని పేర్కొన్నారు.

# నమో జయీభవ..విజయీభవ

- ఘనంగా ప్రధాని మోదీ 76వ జన్మదిన వేడుకలు
- ఆశీర్వాద దీపం వెలిగించిన మంత్రి లోకేష్
- దేశ అభివృద్ధిలో మోదీ ప్రస్థానం అద్వితీయం
- శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా సేవా సంకల్ప్ కార్యక్రమాలు




ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సేవా సంకల్ప్ కార్యక్రమాలు నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ఆశీర్వాద దీపం వెలిగించి వేడుకలు నిర్వహించారు. అందరి ఆశీస్సులతో వందేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ఆదర్శప్రాయమైన ప్రజాసేవ భారతదేశ అభివృద్ధి ప్రస్థా నానికి కొత్త ఊపునిచ్చిందని ప్రశంసించారు.

4

# రేపు విశాఖలో ఇళ్ల పట్టాల పండుగ

- ఒకేసారి 25,880 కుటుంబాలకు పంపిణీ
- హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- త్వరలో విజయవాడలోనూ కార్యక్రమం



విశాఖలో ఈనెల 19వ తేదీన సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం 25,880 పేద కుటుంబాల జీవితాల్లో సంతోషం నింపనుంది. ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు నిర్మించుకున్న ఆ కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేయనున్నారు. త్వరలో విజయవాడలోనూ కార్యక్రమం జరగనుంది.

4



# హుందాతనానికి ప్రతీక ఆళ్ల నాని

- కుటుంబానికి అండగా ఉంటాం
- రాష్ట్రం ఒక మంచి వ్యక్తిని కోల్పోయింది
- పార్థివదేహానికి మంత్రి లోకేష్ నివాళులు

5

# అమరావతిలో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్

- 23న సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- మెడికల్ హబ్‌గా మారనున్న రాజధాని

3



రాజధాని అమరావతిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ తన అత్యాధునిక ఆసుపత్రి క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా తుళ్లూరు మండలం అబ్బురాజుపాలెం గ్రామ సమీపంలో ప్రభుత్వం 12 ఎకరాల విశాలమైన భూమిని కేటాయించింది. ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెల 23న సీఎం చంద్రబాబు అధికారికంగా శంకుస్థాపన చేయనున్నారు.

చైతన్యరథం




# మోదీ నాయకత్వంలో భారత్ అన్‌స్టాపబుల్

- ఎన్డీయే ఐక్యతే దేశానికి శ్రీరామరక్ష
- దేశ ప్రయోజనాల కోసం అండగా నిలవాలి
- వీకేఎస్... ఇదే మన దేశ అభివృద్ధి మంత్రం
- అయోధ్య రామమందిర నిర్మాణాన్ని నిజం చేశారు
- దేశంలో నదుల అనుసంధానం మోదీతోనే సాధ్యం
- వామపక్ష తీవ్రవాదాన్ని అంతమొందించారు
- ఆపరేషన్ సింధూర్‌తో భారత్ సత్తా చాటారు
- నారీ శక్తి అధినియం గేమ్ ఛేంజర్ కాబోతోంది
- యూపీ ప్రభుత్వం భూమి కేటాయిస్తే
- అయోధ్యలో శ్రీవారి ఆలయ నిర్మాణం చేస్తాం
- వారణాసి సేవా సంకల్ప్ అభియాన్ యాత్రలో
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తేజపూరిత ప్రసంగం
- రక్షణ మంత్రి ఫిదా...వెరీ వెల్ అంటూ ప్రశంసలు
- చప్పట్లతో మార్మోగిన రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్
- కాశీ విశ్వనాథుని ఆలయంలో కేంద్రమంత్రులు,
- యూపీ సీఎంతో కలిసి బాబు ప్రత్యేక పూజలు




వారణాసి(చైతన్యరథం): "రైట్ టైమ్.. రైట్ లీడర్ నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు.. దేశ ప్రయోజనాల కోసం ప్రధాని నరేంద్ర మోదీకి అండగా నిలవాలి..ఎన్డీఏ ఐక్యతే దేశానికి బలమని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానం, 76వ జన్మది నాన్ని పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్ యాత్రలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాశీ-వాద్నగర్ సేవా యాత్రలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతి, సంక్షేమం నుంచి సాంకేతికత వరకు చోటు చేసుకున్న మార్పులను ఆయన వివరించారు. అలాగే మోదీ నాయకత్వంలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందుతోందనే విష యాన్ని చెప్పారు. ఇక ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నటికీ మరువలేమని తెలిపారు. ప్రసంగం లో చంద్రబాబు మాట్లాడుతూ కాశీ క్షేత్రం ప్రధాని నరేంద్ర మోదీ కర్మ భూమి. కాశీ పుణ్యక్షేత్రం నుంచి మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇక్కడి ప్రజలు వారణాసికి నేతను ఎన్నుకోవడమే కాదు...దేశానికి ఓ లీడర్‌ను అందించారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరుస్తున్నారు. వీకేఎస్ అనేది అభివృద్ధి మంత్రం...ఈ మంత్రంతో దేశం అభివృద్ధి చెందుతోంది. వీ అంటే వాద్నగర్, కే అంటే కాశీ, ఎస్ అంటే సెప్టెంబర్. ప్రజలకు సేవచేస్తే.. దేశానికి సేవ చేయడమే నని ప్రధాని నరేంద్ర మోదీ నమ్ముతారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందుతున్నా యి. జేజేఎం, అమృత్ వంటి పథకాల ద్వారా 4 కోట్ల ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించారు. తాగునీటి కోసం ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనేది ప్రధాని కల. ఇవి కేవలం అంకెలు మాత్రమే కాదు... ఈ అంకెలు వెనుక పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధి-సంక్షేమం ఉంది. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు... ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరు. నేరుగా రైతుల ఖాతాలకే నగదును జమ చేస్తున్నారని ప్రశంసించారు.

**కొవిడ్ వ్యాక్సిన్‌తో 140 కోట్ల ప్రజలను కాపాడారు**

ప్రపంచంలోని వివిధ దేశాలు సంక్షోభంలో కూరుకుపోతున్న సందర్భంలో నరేంద్ర మోదీ దేశానికి మంచి నాయకత్వం అందించారు. 140 కోట్ల మంది భారతీయులను కాపాడారు... వారికి ఇబ్బందులు కలగకుండా చేశారు. 200 కోట్ల కొవిడ్ వ్యాక్సిన్ డోసులను ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించిన ప్రధాని నరేంద్ర మోదీ కరోనా బారి నుంచి ప్రజలను కాపాడారు. 101 దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్లను ఉచితంగా సరఫరా చేసి మాన వత్వాన్ని చాటుకున్నారు. విశ్వ మానవాళి సంక్షేమం కోసం డబ్బు లు గురించి ఎలాంటి ఆలోచన చేయకుండా కొవిడ్ వ్యాక్సిన్లను నరేంద్ర మోదీ ఉచితంగా వివిధ దేశాలకు అందించారు. ఆత్మనిర్భర్ భారత్, వోకల్ ఫర్ గ్లోబల్ ఇలాంటి విధానాలతో మేకిన్ ఇండియా కాన్సెప్ట్ బలోపేతం అయ్యేలా చేశారు. గతంలో డిఫెన్స్ పరికరాలను దిగుమతి చేసుకునేవాళ్లం.. కానీ ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరాం. టెక్నాలజీని పూర్తిస్థాయిలో అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమే. స్పేస్, డ్రోన్, క్వాంటం, సెమీ కండెక్టర్ టెక్నాలజీస్ వంటి వాటితో పాటు రోబోటిక్స్ వంటి వాటిని ప్రధాని మోదీ అర్థం చేసుకోగలరు.. వాటి వల్ల యువతకు లబ్ది చేకూర్చగలరు. గతంలో యువత ఉద్యోగాల మీద ఆధారపడేవాళ్లు. కానీ ప్రధాని దూరదృష్టితో 2.20 లక్షల స్టార్టప్‌ల ద్వారా యువతే ఉద్యోగాలు కల్పించే స్థాయి కి చేరుకున్నారు. ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత చేరారంటే దానికి ప్రధాని నరేంద్ర మోదీనే కారణం. అద్భుతమైన స్టార్టప్ ఎకో సిస్టం కలిగిన దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉంది. మహిళా సంక్షేమం, సాధికారత కోసం ప్రధాని చేస్తున్న కృషి అపూర్వం.. భేటీ బచావో-భేటీ పడావో, లక్పతీ దీదీ వంటి పథకాలే దీనికి నిదర్శనం. ఉజ్వల పథకం క్లీన్ ఫ్యూయల్ అందిస్తుంది.. ముద్ర పథకం పెట్టుబడి సమకూరుస్తుంది.. స్వయం సహాయక సంఘాలు నమ్మకాన్ని పెంచుతున్నాయి. నారీ శక్తి అధినియం ద్వారా చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు ఇవ్వబోతున్నారు.. ఇది గేమ్ ఛేంజర్ కాబోతోందని చెప్పారు.

**తిరుగులేని శక్తిగా భారత్**

ప్రపంచం ముందు భారత్‌ను తిరుగులేని శక్తిగా నిలబెడడానికి కారణం ప్రధాని మోదీ. ఇటీవలే బ్రిక్స్ సదస్సును కూడా సమర్థ వంతంగా నిర్వహించారు. వివిధ దేశాల అధినేతలు మన ప్రధాని నాయకత్వంపై నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఎవరైనా దేశంపై దాడి చేయాలంటే భయపడేలా చేశారు... ఆపరేషన్ సింధూర్ ద్వారా ధీటైన జవాబుతో భారత్ శక్తిని ప్రపంచానికి

(తరువాయి 3లో.. )





# అమరావతిలో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్

### 23న సీఎం చంద్రబాబు శంకుస్థాపన - మెడికల్ హబ్‌గా మారనున్న రాజధాని

అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతి వైద్య రంగంలో మరో ప్రతిష్టాత్మక మైలురాయిని అందుకోబోతోంది. అమరా వతిని అంతర్జాతీయ స్థాయి హెల్త్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యానికి అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ తన అత్యాధునిక ఆసుపత్రి క్యాంపస్‌ను ఇక్కడ ఏర్పా టు చేయనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా తుళ్లూరు మండలం అబ్బురాజుపాలెం గ్రామ సమీపంలో ప్రభుత్వం 12 ఎకరాల విశాలమైన భూమిని కేటాయించింది. రాజధాని ప్రధాన రహదా రులకు అనుకూలంగా ఉండే ఈ ప్రాంతంలో అత్యాధునిక కంటి చికిత్సలు, పరిశోధనలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పుడు కీలక అడుగు పడింది. అమ రావతిలో ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెల 23న సీఎం చంద్రబాబు అధికారికంగా శంకుస్థాపన చేయనున్నా రు. ఈ భూమిపూజ కార్యక్రమంలో




ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్లపల్లి నాగేశ్వరరావుతో పాటు పలువురు మంత్రులు, సీఆర్‌డీఏ అధికారులు, ప్రముఖులు హాజరుకానున్నారు. పనుల ను వేగంగా పూర్తి చేసి వీలైనంత త్వరగా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాహకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఎయిమ్స్‌తో పాటు ప్రముఖ ప్రైవేట్ హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌లను అమరావతికి రప్పించడంలో కూటమి ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోంది. మరోవైపు బసవతారకం ఆసుపత్రి నిర్మాణం కూడా శరవేగంగా సాగుతోంది. ఈ వరుస ప్రాజెక్టుల జోరులో ఇప్పుడు ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రి కూడా తోడవడంతో అమరావతి మెడికల్ హబ్‌గా మారుతోంది. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల ప్రజలు కంటి సంబంధిత క్లిష్టమైన వ్యాధుల కోసం చెన్నై, హైదరా బాద్ వంటి సదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన కష్టాలు పూర్తిగా తప్పనున్నాయి.



## దేశ అభివృద్ధిలో మోదీ ప్రస్థానం అద్వితీయం

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంపై ప్రశంసలు కురిపిం చారు. ప్రజాసేవలో మోదీ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆ రాష్ట్రానికి నాయకత్వం వహించడం నుంచి ప్రధానమంత్రిగా దేశాన్ని నడిపించడం వరకు ఆయన సేవలను కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ప్రత్యేక సందేశాన్ని పోస్టు చేశారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ఆదర్శప్రాయమైన ప్రజాసేవ భారతదేశ అభివృద్ధి ప్రస్థానానికి కొత్త ఊపునిచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. 'సేవ, సంకల్పం, సుశాసన్' అనే ఆయన దార్శనికత 140 కోట్ల భారత పౌరులకు స్ఫూర్తినిస్తూనే ఉందని పేర్కొన్నారు. దేశ సేవలో మోదీ దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, సుసంపన్నమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధానిని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# మోదీ నాయకత్వంలో భారత్ అన్‌స్టాపబుల్

(2వ పేజీ తరువాయి..)

చాటి చెప్పారు. ఆపరేషన్ సింధూర్‌ను నిర్వహించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను అభినందిస్తున్నాను. నేను కూడా వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొన్నాను.. నన్ను నక్సలైట్లు టార్గెట్ చేశారు... వారికి నేనూ బాధితుణ్ణే. కానీ ఇప్పుడు దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని రూపుమాపారు... దటీజ్ నరేంద్ర మోదీ. దేశం మొత్తానికి ఒకే పవర్ గ్రిడ్ ఏర్పాటు చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదే. దేశంలో కనెక్టివిటీ పెంచారు. భిన్న సంస్కృతులు, భిన్న భాషలు దేశంలో ఉన్నాయి.. కానీ దేశాభివృద్ధి, ఆత్మనిర్భరత అనేదే మన లక్ష్యం. సుస్థిరత వల్లే ఇది సాధ్యమవుతుంది. సుస్థిరత వల్ల నమ్మకం పెరుగుతుంది.. నమ్మకం వల్ల పెట్టుబడులు వస్తాయి.. పెట్టుబడులు వల్ల ఉద్యోగాలు సమకూరుతాయి.. అభివృద్ధి జరుగు తుంది. ఉద్యోగాల వల్ల ప్రజలకు మేలు జరుగుతుంది. వందే భారత్ రైళ్లను ప్రారంభించారు.. బుల్లెట్ ట్రైన్లు రాబోతున్నాయి. నదుల అనుసంధానం మాత్రమే ఇంకా పెండింగ్‌లో ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే ఇది సాధ్యమవుతుంది. బ్రహ్మ పుత్ర, గంగ, మహానది, కావేరి, గోదావరి నదులను అనుసంధా నం చేస్తే భారత్ అన్‌స్టాపబుల్. 25 ఏళ్ల పాటు




కంటిన్యూగా పాలనలో ఉండడం మామూలు విషయం కాదు. దేశంలో.. ప్రపంచంలో కూడా ఈ విధంగా రాజ్యాంగ పదవిలో ఉండడం సాధ్యం కాదు. ప్రధాని నరేంద్ర మోదీ సమాజాన్ని చదివారు... చాలా నేర్చుకున్నారు...దానికి అనుగుణంగా పాలన చేపట్టారు. 2003లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండగా నరేంద్ర మోదీ వైబ్రంట్ గుజరాత్ అనే కార్యక్రమం నిర్వహించారు.. ఇప్పుడది గ్లోబల్ బ్రాండ్‌గా మారింది. నరేంద్ర మోదీ సారథ్యంలో అభివృద్ధి పట్టణాలకే కాదు... గ్రామీణ ప్రాంతాలకు చేరింది. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్.. సబ్ కా ప్రయాస్ ఇదే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని వెల్లడించారు.

**శ్రీరాముని జన్మస్థలం అయోధ్యలో కలియుగ దైవం**

కోట్లాది భక్తులు మహా కుంభమేళాకు వారణాసి వచ్చారు. మహా కుంభమేళాను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అద్భుతం గా నిర్వహించారు. సుదీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న అయోధ్య రామ మందిరం నిర్మాణాన్ని పూర్తి చేశారు. కలగా ఉండే రామ మందిర నిర్మాణాన్ని నరేంద్ర మోదీ నిజం చేశారు. త్రేతాయుగ దైవమైన శ్రీరాముని జన్మస్థలం అయోధ్యలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని భావిస్తున్నాం. వెంకన్న ఆలయ నిర్మాణానికి 10 ఎకరాలు కేటాయించాలని యూపీ ముఖ్యమంత్రిని కోరారు.





చైతన్యరథం

# సేవా సంకల్ప్ యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా సీఎం చంద్రబాబు

ప్రసంగానికి స్పందన..చప్పట్లతో హర్షధ్వానాలు

వెరీ వెల్ అంటూ ప్రశంసించిన రాజనాథ్‌సింగ్

తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్న చిరాగ్ పాశ్వాన్

వారణాసిలో సేవా సంకల్ప్ యాత్రకు హాజరైన సీఎం చంద్రబాబు అనంతరం రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన సభలో పాల్గొన్నారు. హిందీలో తన ప్రసంగాన్ని ప్రారంభించ డంతో సభికుల్లో ఉత్సాహం నెలకొంది. పెద్దఎత్తున చప్పట్లు, హర్షధ్వానాలతో నినాదాలు చేశారు. రామజన్మభూమి నుంచి ఆపరేషన్ సింధూర్ వరకు వివిధ అంశాలను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతితో పాటు ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని సభలో చంద్రబాబు వివరించారు. ఆజ్ మే కాశీకే పవిత్ర ధర్తీ పర్ ఖడా హూ... యే మేరేలియే గర్వ్ కా క్షణ్ హై అంటూ హిందీలో ప్రసంగాన్ని ప్రారంభించారు. ఇక ప్రసంగం మధ్యలో దేశ్ బదల్ రహా హై, దేశ్ ఆగే బఢ్ రహా హై, నయా భారత్ హై...ఆత్మ నిర్భర్ భారత్ హై అంటూ వ్యాఖ్యానించారు. చివరిలో ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్, వికసిత్ భారత్...యహీ హమారా సంకల్ప్ హై అంటూ ప్రసంగా న్ని ముగించారు. తన ప్రసంగం ప్రారంభానికి ముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చంద్రబాబును వెరీ వెల్ అంటూ ప్రత్యే కంగా అభినందించారు. చంద్రబాబు ప్రసంగానికి చప్పట్లతో అభినందనలు తెలపాలని సభికులను కోరారు. దీంతో రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్ హర్షధ్వానాలతో మార్మోగింది. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ కూడా చంద్రబాబుతో తన కుటుంబానికున్న అనుబంధాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తన తండ్రి, దివంగత రామ్‌విలాస్ పాశ్వాన్‌కు అత్యంత సన్నిహితుడని, తన తండ్రి కష్టసుఖాల్లో ఆయనకు అండగా నిలిచారని గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.



# సమస్త విశ్వానికి వాస్తుశిల్పి విశ్వకర్మ



### సీఎం చంద్రబాబు ఘననివాళి

అమరావతి(చైతన్యరథం): సమస్త విశ్వానికి వాస్తు శిల్పి, సృష్టికర్త, కళా నైపుణ్యానికి ప్రతీక విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ముఖ్యమంత్రి చంద్రబా బు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వకర్మ భగవాన్‌ను సృజన, నైపుణ్యం, నిర్మాణానికి ఆదిపురుషుడిగా భారతీయ సమాజం గౌరవిస్తుంది. తమ నైపుణ్యంతో సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతిఒక్కరిలో విశ్వకర్త భగవాన్ స్ఫూర్తి కనిపి స్తుంది. విశ్వకర్మ భగవాన్ ఆశీస్సులతో ప్రతి శ్రామికుడి చేతికి గౌరవం, నైపుణ్యానికి గుర్తింపు, సృజనకు ప్రోత్సాహం లభించాలని ఆకాంక్షించారు.

### మంత్రి నారా లోకేష్ నివాళులు

విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడిని భక్తిశ్రద్ధలతో స్మరించుకున్నారు. సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమైన శిల్పులు, వృత్తి నిపుణులు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. నైపుణ్యం, సృజనాత్మకత, కష్టపడి పనిచేసే తత్వానికి విశ్వకర్మ భగవానుడు ప్రతీకగా నిలుస్తారని పేర్కొన్నారు.



# రేపు విశాఖలో ఇళ్ల పట్టాల పండుగ

- ఒకేసారి 25,880 కుటుంబాలకు పంపిణీ
- హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- త్వరలో విజయవాడలోనూ కార్యక్రమం

అమరావతి (చైతన్యరథం): పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం విశాఖ జిల్లాలో ఒకేరోజు 25,880 పేద కుటుంబాల జీవితాల్లో సంతోషం నింపుతోంది. ఈనెల 19వ తేదీన విశాఖలో సీఎం చంద్రబాబు ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు నిర్మించుకున్న 25,880 కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేయనున్నారు. ప్రతిఒక్కరికి కూడు, గుడ్డ, నీడ తప్పనిసరిగా ఉండాలన్న టీడీపీ సిద్ధాంతానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వివిధ ప్రభుత్వ స్థలా ల్లో అభ్యంతరం లేని ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు హక్కులను కల్పించేలా వివిధ రకాల జీవోలను జారీ చేసింది. ఆ జీవోల అమల్లో భాగంగా ఒక్క విశాఖ జిల్లాలోనే 11 మండలాల్లో 25,880 మందికి వారి ఆస్తులపై పూర్తి హక్కులు కల్పిస్తున్నారు. అదేవిధంగా రానున్న కాలంలో విజయవాడలోనూ 24 వేల మంది కుటుంబాలకు ఇళ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేయనున్నారు. ఇప్పటికే జీవో నెంబర్ 30 ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 12 వేల మందికి వారి ఇంటి స్థలాలపై హక్కులు కల్పించారు. మరో 9 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా వాటిని కూడా వీలైనంత త్వరగా పరిష్కరించనున్నారు. యువ మంత్రి లోకేష్ చొరవతో ఒక్క మంగళగిరి నియోజకవర్గంలోనే 5 వేల కుటుం బాలకు పట్టాలను రెగ్యులరైజ్ చేశారు.

# నమో జయీభవ..విజయీభవ

- ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు
- ఆశీర్వాద దీపం వెలిగించి శుభాకాంక్షలు తెలిపిన లోకేష్

అమరావతి(చైతన్యరథం): ప్రపంచమంతా వికసిత్ భారత్ వైపు చూసేలా అభివృద్ధి, సంక్షేమం, సాధికారత, సుస్థిరతతో పాల న సాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ వేడుకలు నిర్వహించా రు. దేశాన్ని అభివృద్ధిలో ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా నిలిపే శక్తియుక్తులన్నీ మోదీకి దేవుడు ప్రసాదించాలని ప్రార్థిస్తూ ఆశీర్వాద దీపం వెలిగించారు. అందరి ఆశీస్సులతో వందేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో దేశంలో మౌలికసదుపాయాల కల్పన ఒక యజ్ఞంలా సాగుతోందని ప్రశంసించారు. సబ్ కా సాత్ – సబ్ కా వికాస్ (అందరి భాగస్వామ్యంతో అందరి అభివృద్ధి) అనే నినాదంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదరికాన్ని రూపుమాపేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజు




పాల్గొన్నారు.

### మీ ప్రయాణం స్ఫూర్తిదాయకం

ప్రధాని మోదీకి మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యా నికి నాయకత్వం వహించే వరకు మీ అద్భుతమైన ప్రయాణం చాలా స్ఫూర్తిదాయకం. మీ శక్తి, క్రమశిక్షణ, భారతదేశం పురోగ తిపై అచంచలమైన నిబద్ధత ప్రజా జీవితంలో ఎంతో మందికి ఆదర్శం. ఆరోగ్యంగా, ఆనందంగా మరెన్నో సంవత్సరాలు దేశాని కి సేవ చేయాలని ఆకాంక్షించారు.

# హుందాతనానికి ప్రతీక ఆళ్ల నాని

- రాష్ట్రం ఒక మంచి వ్యక్తిని కోల్పోయింది
- కుటుంబానికి పార్టీపరంగా అండగా ఉంటాం
- పార్థివదేహానికి మంత్రి లోకేష్ నివాళులు





ఏలూరు(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఒక మంచి వ్యక్తిని కోల్పోయిందని మంత్రి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఉపముఖ్యమంత్రి, టీడీపీ నేత ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) పార్థివదేహాన్ని గురువారం ఏలూరులోని నివాసంలో సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆళ్ల నాని మృతి బాధాకరం. ఆంధ్ర రాష్ట్రం ఒక మంచి వ్యక్తిని కోల్పోయింది. నాని అన్న మంత్రిగా ఉన్న సమయంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నాను. సభలో అనేక అంశాలపై ఆయనతో చర్చించేవాడిని. అయితే ఏనాడూ వ్యక్తిగత విమర్శలకు వెళ్లకుండా హుందాతనంగా ఆయన వ్యవహరించే వారు. రాజకీయాల్లో రాజనీతి ఉండాలని బలంగా నమ్మిన వ్యక్తి ఆళ్ల నాని అన్న. ప్రజలు మనకు ఇచ్చిన అవకాశాన్ని ప్రజల సమస్యల గురించి మాట్లాడేందుకే ఉపయోగించాలనే భావనతో ఆయన ఉండేవారు అని కొనియాడారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా ఆళ్ల నాని సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం. ముఖ్యంగా కొవిడ్ సమయంలో ఆరోగ్య శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకోవాలి. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించి ప్రజలకు సేవ చేయాలని, నమ్ముకున్న నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు.

**పార్టీలో చేరిన సమయంలో చెప్పిన మాటలు**

తెలుగుదేశం పార్టీలో ఆళ్ల నాని చేరిన సమయంలో తాను ఆయనతో చెప్పిన విషయాలను మంత్రి గుర్తుచేశారు. ఐదు సంవ త్సరాలుగా మిమ్మల్ని దగ్గరుండి చూసిన వ్యక్తిని. మీరు ఎప్పుడూ లక్ష్మణ రేఖ దాటే వ్యక్తి కాదు. క్రమశిక్షణ అనే పాఠశాల మీది. మీలాంటి వ్యక్తులు రాజకీయాల్లో నడుచుకునే తీరును చూసి మాలాంటి యువత రాజకీయాల్లోకి రావాలని చెప్పాను అని తెలిపారు. అలాంటి మంచి వ్యక్తి ఈరోజు తమ మధ్య లేకపోవ డం అత్యంత బాధాకరమన్నారు. ఆళ్ల నాని కుటుంబానికి తెలుగు దేశం పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. నాని కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు**

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతున్నాయని తెలిపారు. మంత్రి కొలుసు పార్థసారథి అక్కడే ఉండి అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నా రని చెప్పారు. ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ తరపున ఆళ్ల నానికి ఘన నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆళ్ల నాని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు, ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణ య్య (చంటి), చింతమనేని ప్రభాకర్, మద్దిపాటి వెంకటరాజు, సొంగా రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, ఏపీ ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఆర్టీసీ రీజియన్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, ఏపీ భవన నిర్మాణ, ఇతర నిర్మాణాల కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.










చైతన్యరథం





# కాశీవిశ్వనాథుడి సేవలో సీఎం చంద్రబాబు

## పాల్గొన్న యూపీ సీఎం యోగి, కేంద్రమంత్రులు

వారణాసి/ఉత్తరప్రదేశ్(చైతన్యరథం): వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వారణాసికి వచ్చిన సీఎం చంద్రబాబు కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సిం గ్, చిరాగ్ పాశ్వాన్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర జలాలతో కాశీ విశ్వేశ్వరుడిని అభిషేకించారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీష్ పాల్గొన్నారు.

## మోదీని చూసి దేశం గర్వపడుతోంది

ప్రధాని మోదీ దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళు తున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. నరేంద్ర మోదీని చూసి దేశం గర్వపడుతోంది. ప్రధాని పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాలతో 25 ఏళ్లలో దేశం మరింత అభివృద్ధి చెందుతుంది. జాతి నిర్మాణా నికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి. ఈ రోజు కాశీ పవిత్ర భూమిపై నిలబడటం నాకు ఎంతో గర్వంగా ఉంది. ప్రపంచంలోని అత్యంత ప్రాచీన నగరమైన కాశీ ఆధ్యాత్మికతతో పాటు నూతన ఆలోచనల కు స్ఫూర్తినిస్తోంది. అలాంటి కాశీ నగరం మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కర్మభూమి కావడం మరింత విశేషమని పేర్కొన్నారు.

## సీఎం యోగి, రాజ్‌నాథ్‌తో భేటీ

వారణాసి-వాద్నగర్ సేవా యాత్రలో పాల్గొనేందుకు వారణాసి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి యూపీ ప్రభుత్వ ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు.









# డీజే వాహనాలకు అనుమతులు ఇవ్వండి

- గణేష్ వేడుకల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి
- హెూంమంత్రి, డీజీపీకి మంత్రి లోకేష్ విజ్ఞప్తి

అమరావతి(చైతన్యరథం): గణేష్ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా డీజే వాహనాలకు అనుమతుల విషయంలో ఇబ్బం దులు లేకుండా చూడాలని మంత్రి నారా లోకేష్ సూచించారు. ఈ మేరకు హోంమంత్రి అనిత, డీజీపీ జోక్యం చేసుకుని అనుమతుల ప్రక్రియను సులభతరం చేయాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ నిమజ్జనానికి సంబంధించి డీజే వాహనాలకు పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదంటూ తనకు పలువురు సందేశాలు పంపుతున్నారని లోకేష్ తెలిపారు. ఈ నేపథ్యంలో నిమజ్జన కార్యక్రమాలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన అనుమ తులు మంజూరు చేయాలని హోంమంత్రి, డీజీపీని కోరారు. అలాగే నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో డీజే వాహనాలను సీజ్ చేయకుండా చూడాలని పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు.



# యువత జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు


- ఉద్యోగాలకు నోటిఫికేషన్లతో మేలు
- వయోపరిమితి పెంచుతూ నిర్ణయం
- టీడీపీ మైనారిటీ కార్యదర్శి షేక్ మహమ్మద్ నూర్



అమరావతి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు భారీ ఉద్యోగాలు కల్పిస్తూనే మరోపక్క వయోపరిమితిని పెంచు తూ ముందుకు సాగుతుంది కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్న నిరుద్యోగ యువకుల జీవితాల్లో వెలుగును నింపుతుందని టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ నూర్ హర్షం వ్యక్తం చేశారు. ఏపీపీఎస్సీకి గతంలో వయసు 42 సంవత్సరాలకే పరిమితం అయితే కూటమి ప్రభుత్వం 44 సంవత్సరాలకు పెంచిందని తెలిపారు. అదేవిధం గా యూనిఫామ్ (డీఎస్పీ, ఎస్సై) పోస్టులకు 30 నుంచి 32 సంవత్సరాలకు వయో పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకుం దని వివరించారు. పోలీస్ కానిస్టేబుల్, ఏపీపీఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వనుందని తెలిపారు అయితే గత వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేసి అధికారంలో వచ్చి నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందని మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాల పాలనలో ఒక్క డీఎస్సీ పోస్టు, ఒక కానిస్టేబుల్ పోస్టు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారని ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధితో ముందుకు దూసుకుని వెళుతుంటే మంత్రి లోకేష్‌పై కక్షపూరిత ధోరణితో ఫేక్ ప్రచారం చేసి రాజకీయం చేయాలని చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీపై గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చూసి రాష్ట్రంలో ఉన్న యువత నవ్వు కుంటున్నారన్నారు. గొడ్డలి పార్టీ కుట్రలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, వారికి తగ్గిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.







# ముత్యపుపందిరి వాహనంపై శ్రీవారి విహారం





- **బ్రహ్మోత్సవాల్లో మలయప్పస్వామి దర్శనం**
- **పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్**
- **ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

తిరుమల(చైతన్యరథం): శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన గురువారం రాత్రి మలయప్పస్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతంగా ముత్యపుపందిరి వాహనంపై బాలకృష్ణుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నిచ్చెన ఎక్కి వెన్న దొంగిలించే బాలకృష్ణుడి లీలను తలపించే ఈ అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మాడ వీధుల్లో వైభవంగా సాగిన వాహనసేవలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులను అలరించాయి. పెద్ద సంఖ్యలో భక్తులు మాడ వీధులకు తరలివచ్చి స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

జ్యోతిష్య శాస్త్రంలో ముత్యాలు చంద్రునికి ప్రతీకగా పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు ముక్కుపై, మెడలో ముత్యాల ఆభరణాలు ధరించినట్లు పురాణాల్లో ప్రస్తావన ఉంది. ఆదిశేషుని పడగలను ముత్యాల పందిరిగా స్వీకరించి శ్రీనివాసుడు భక్తులకు దర్శనమివ్వడం ఈ వాహనసేవ ప్రత్యేకత. చల్లని ముత్యాల పందిరి కింద కొలువైన శ్రీవారిని దర్శించుకోవడం వల్ల తాపత్రయాలు తొలగి, భక్తుల జీవితాల్లో సుఖశాంతులు, సకల శుభాలు చేకూరుతాయని పురాణ ప్రశస్తి. ఈ వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.









చైతన్యరథం

# స్థానిక పోరుకు సమర శంఖం పూరిద్దాం

- ఐక్యంగా పనిచేసి విజయం సాధిద్దాం
- 100 శాతం విజయమే లక్ష్యం.. విభేదాలు మరచి సమష్టిగా కదలాలి
- అరకు-పాడేరు క్యాడర్‌కు మంత్రి సంధ్యారాణి దిశానిర్దేశం



అరకు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ శ్రేణులు సిద్ధమవుతున్నాయి. అరకు వ్యాలీ, పాడేరు నియోజకవర్గాల టీడీపీ క్యాడర్ సమావేశాన్ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జి పేరాబత్తుల రాజశేఖర్ పాల్గొని న్నికల సన్నద్ధతపై పార్టీ శ్రేణులతో ఎచర్చించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి సంధ్యారాణి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేసి టీడీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. కేవలం నాయకత్వం మాత్రమే ఎన్నికలను గెలిపించలేదని, క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తల సమష్టి కృషే పార్టీ విజయానికి కీలకమని పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. వ్యక్తిగత భేదాభిప్రాయాలు, అంతర్గత విభేదాలను పక్కన పెట్టి పార్టీ విజయమే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. గ్రామస్థాయిలో ప్రతి కుటుంబాన్ని, ప్రతి ఓటరును కలుస్తూ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకుని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ పట్ల విధేయత, గత పనితీరు, ప్రజల్లో ఉన్న ఆదరణ, క్షేత్రస్థాయి బలం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో సమర్థతకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కట్టుబడి పనిచేస్తే స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు.

స్థానిక ఎన్నికలే 2029 సార్వత్రిక ఎన్నికలకు పునాది అని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ సంస్థాగత బలం పెంచుకోవడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించడం ద్వారా భవిష్యత్ ఎన్నికలకు బలమైన పునాది వేయాలని సూచించారు. స్థానిక ఎన్నికలను కేవలం స్థానిక పదవుల కోసం జరిగే పోరుగా కాకుండా పార్టీ సంస్థాగత బలాన్ని పరీక్షించుకునే అవకాశంగా చూడాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

అరకు, పాడేరు నియోజకవర్గాల్లో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని మంత్రి కోరారు. భేదాభిప్రాయాలకు స్వస్తి పలికి.. సమన్వయంతో ముందుకు సాగి.. స్థానిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## పోలవరం పూర్తయి ఉంటే...

# ఎల్‌నినోను సమర్థంగా ఎదుర్కొనేవాళ్లం

- గత ప్రభుత్వం ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసింది
- ప్రాజెక్ట్ పూర్తిపై భరోసా, నమ్మకం కల్పించిన సీఎం చంద్రబాబు
- నవంబర్ నాటికి కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులు, వచ్చే మార్చికి ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్ పూర్తి
- రానున్న మూడేళ్లలో 36 ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ
- పోలవరం ప్రాజెక్ట్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి



పోలవరం (చైతన్యరథం) వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో 36 ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల పండుగలు నిర్వహిస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం డ్యామ్ పనులు 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యం నిర్దేశించారన్నారు. ఆ మేరకు పనులు శరవేగంతో జరుగుతున్నాయన్నారు. జగన్ హయాంలో పోలవరం పనులను పాడుపెట్టకుండా ఉండి ఉంటే నేడు ఎల్ నినో వంటి క్లిష్ట పరిస్థితులను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని ఉండేవారమన్నారు.

పోలవరం ప్రాజెక్ట్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టులో కీలకమైన ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్ నిర్మాణంలో గ్యాప్-1 పనులు 49 శాతం, గ్యాప్-2 పనులు 43 శాతం పూర్తయ్యాయని తెలిపారు. కుడి ప్రధాన కాలువ అనుసంధాన పనులను ఈ నెలాఖరుకు, ఎడమ ప్రధాన కాలువ అనుసంధాన పనులను నవంబర్ నాటికి పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు నిర్దేశించిన లక్ష్యం మేరకు ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్ పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రూ.536 కోట్లతో చేపట్టిన కుడి, ఎడమ గట్ల అనుసంధాన పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.



కూటమి ప్రభుత్వం ముందుగా ఇచ్చిన హామీ మేరకు హంద్రీ-నీవా, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ వంటి కీలక ప్రాజెక్టులను పూర్తి చేసి నీటిని విడుదల చేసి దశాబ్దాల కలలను సాకారం చేసిందని మంత్రి తెలిపారు. రానున్న మూడేళ్లలో రూ.35 వేల కోట్లు ఖర్చు చేసి 36 ప్రాజెక్టులను పూర్తి చేయాలనే లక్ష్యాన్ని సీఎం చంద్రబాబు నాయుడు నిర్దేశించారని చెప్పారు. వచ్చే మూడేళ్లు రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల పండుగలను తీసుకొస్తామని మంత్రి పేర్కొన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని, అందుకే ఆయనకు అపర భగీరథుడు, 'వాటర్ మ్యాన్'గా ప్రజల్లో గుర్తింపు వచ్చిందని మంత్రి నిమ్మల అన్నారు.

### పోలవరం పూర్తయితే రాష్ట్రానికి మరింత నీటి భద్రత

పోలవరం ప్రాజెక్టు గతంలోనే పూర్తయి ఉంటే, ఎల్‌నినో వంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 400 టీఎంసీల నీటిని వినియోగించుకుని, సాగు, తాగునీటి అవసరాలను మరింత సమర్థవంతంగా తీర్చుకునే అవకాశం ఉండేదని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితిని సృష్టించారని, నేడు సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంలో పోలవరం పూర్తవుతుందనే భరోసా, నమ్మకాన్ని ప్రజల్లో కల్పించామని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.

### ఆర్అండ్ఆర్ పనులపై ప్రత్యేక దృష్టి

క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధికారులు, కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు పనుల పురోగతితో పాటు ఆర్అండ్ఆర్ కాలనీల నిర్మాణం, నిర్వాసితుల పునరావాసం, పరిహారం చెల్లింపులపై సమగ్ర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు 10,491 ఎకరాల భూసేకరణ చేపట్టి, నిర్వాసితులకు రూ.2,250 కోట్ల పరిహారం అందించామని తెలిపారు. నిర్వాసితుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క ఎకరం భూమి కూడా సేకరించలేదని, నిర్వాసితులకు ఒక్క రూపాయి పరిహారం కూడా అందించలేదని మంత్రి విమర్శించారు. కేంద్రం నుంచి వచ్చిన రూ.3,850 కోట్ల రీయింబర్స్‌మెంట్ నిధులను సైతం పోలవరం ప్రాజెక్టు కోసం కానీ, నిర్వాసితుల కోసం కానీ ఖర్చు చేయకుండా దారి మళ్లించారని ఆరోపించారు.

పోలవరం స్పిల్‌వే బ్యాటిఫికేషన్‌కు సంబంధించిన డీపీఆర్‌పై ఇప్పటి వరకు ఎలాంటి అంచనాలు రూపొందించకపోవడంపై నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్ గౌడ, చింతూరు ఐటీడీఏ పీఓ శుభం నౌక్వాల్, జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహామూర్తి, ఎస్‌ఈలు రామచంద్రరావు, ఏసుబాబు, వివిధ ఏజెన్సీల ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 19న విశాఖలో ఇళ్ల పట్టాల పండుగ

- ఒకేసారి 25,880 కుటుంబాలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీ
- త్వరలో విజయవాడలోనూ 24 వేల కుటుంబాలకు హక్కుల కల్పన
- జీవో నెంబర్ 30 ద్వారా ఇప్పటికే 12 వేల ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ
- మంత్రి లోకేష్ చొరవతో మంగళగిరిలోనే 5 వేల కుటుంబాలకు లబ్ధి
- పేద ప్రజల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి మరో నిదర్శనం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి (చైతన్యరథం): పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం విశాఖ జిల్లాలో ఒకేరోజు 25,880 పేద కుటుంబాల జీవితాల్లో సంతోషం నింపుతోంది. విశాఖ జిల్లాలో ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు నిర్మించుకున్న 25,880 కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పిస్తూ ఈనెల 19వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు పట్టాలు పంపిణీ చేయనున్నారు. ప్రతి ఒక్కరికి కూడు,గుడ్డ, నీడ తప్పనిసరిగా ఉండాలన్న టీడీపీ సిద్ధాంతానికి అనుగుణంగా 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వివిధ ప్రభుత్వ స్థలాల్లో అభ్యంతరం లేని ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు హక్కులను కల్పించేలా వివిధ రకాల జీవోలను జారీ చేసింది. ఆ జీవోల అమల్లో భాగంగా ఒక్క విశాఖ జిల్లాలోనే 11 మండలాల్లో 25,880 మందికి వారి ఆస్తులపై పూర్తి హక్కులు కల్పిస్తున్నారు. అదే విధంగా రానున్న కాలంలో విజయవాడలోనూ 24 వేల మంది కుటుంబాలకు ఇళ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేయనున్నారు. ఇప్పటికే జీవో నెంబర్ 30 ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 12 వేల మందికి వారి ఇంటి స్థలాలపై హక్కులు కల్పించారు. మరో 9 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా వాటిని కూడా వీలైనంత త్వరగా పరిష్కరించనున్నారు. యువ మంత్రి లోకేష్ చొరవతో ఒక్క మంగళగిరి నియోజకవర్గంలోనే 5 వేల కుటుంబాలకు పట్టాలను రెగ్యులరైజ్ చేశారు. విశాఖలో 25,880 మందికి దాదాపు 400 ఎకరాల్లో విస్తరించిన ఉన్న ఇళ్ల పట్టాలను రెగ్యులరైజ్ చేస్తున్నారు. విశాఖలో జీవో నెంబర్ 296 కింద 22,326 ఇళ్ల స్థలాలకు, జీవో నెంబర్ 388 కింద 613 మందికి, జీవో నెంబర్ 84 కింద 156 మందికి, జీవో నెంబర్ 30 కింద 1842 మందికి, జీవో నెంబర్ 45 కింద 943 మందికి హక్కులు కల్పిస్తున్నారు. విశాఖ రూరల్ మండలంలో అత్యధికంగా 8074 మందికి, ములగాడ



మండలంలో 4213 మందికి, గాజువాక మండలంలో 3999 మందికి, గోపాలపట్నం మండలంలో 2,956 మందికి, పెందుర్తి మండలంలో 2,736 కుటుంబాలకు, పెద గంట్యాడ మండలంలో 1694 మందికి, మహారాణిపేట మండలంలో 1228 కుటుంబాలకు మేలు జరుగుతోంది.

**ప్రతి కుటుంబానికీ ఇల్లు: మంత్రి అనగాని**

రాష్ట్రంలో ఏ పేదవాడు కూడా ఇల్లు లేకుండా ఉండకూడదనేది తమ కూటమి ప్రభుత్వ విధానమని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. అందులో భాగంగానే అందరికీ ఇళ్లు పథకం కింద గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు పేదలకు ఉచితంగా స్థలం కేటాయిస్తున్నట్లు చెప్పారు. దీంతోపాటు వివిధ ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న కుటుంబాలకు వారి ఆస్తిపై హక్కులు కల్పిస్తున్నామన్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం భూమిని అసైన్ చేసి 10 ఏళ్లు దాటితే అటువంటి స్థలాలకు కూడా పూర్తి హక్కులు కల్పిస్తున్నామన్నారు. అలాగే గ్రామ కంఠాల్లో ఉన్న ఇళ్లు, ఇళ్ల స్థలాలను కూడా రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పించామన్నారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి కూడా క్రమబద్ధీకరణ చేస్తున్నామన్నారు. పేదవాడికి పూర్తి హక్కులతో ఇల్లు అనే కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా కొనసాగిస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం పేద ప్రజల ఆశలు, ఆకాంక్షలతో ఆటలాడుకుందని, పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామనే పేరుతో వేల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడిందన్నారు. తీరా పేదలకు ఇచ్చిన సెంటు, సెంటున్నర స్థలం కూడా నివాసానికి పనికి రానిది ఇచ్చారని విమర్శించారు. పేదల జీవితాల్లో వెలుగు నింపేలా వారు నిర్మించుకున్న ఇళ్లకు హక్కులు కల్పించాలనే కనీస ఆలోచన కూడా గత ప్రభుత్వం ప్రభుత్వం చేయలేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు.

## ప్రధాని మోదీ ప్రజాప్రస్థానం అద్భుతం, అద్వితీయం



- ప్రజా జీవితంలో 25 ఏళ్ల అధికారం అరుదైన ఘనత
- మంగినపూడి సముద్రతీరంలో ఆశీర్వాద్ కా దియా కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): ఆధునిక భారతదేశ చరిత్రను ప్రపంచ స్థాయిలో నిలిపిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీదేనని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం మంగినపూడి సముద్ర తీరంలో ఏర్పాటుచేసిన సాగర తీర మహాగణపతి నవరాత్రి ఉత్సవాలప్రాంగణంలో "సేవా సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా గురువారం ఆశీర్వాద్ కా దియా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధి మధుకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్, బీజేపీ నాయకులు ప్రసాద్, గజేంద్ర, బాలాజీ తదితరులతో కలిసి ప్రధాని మోదీకి మంత్రి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆ విఘ్నాధిపతి ఆశీస్సులు ఎల్లప్పుడూ మోదీకి ఉండాలనే లక్ష్యంతో ఆ వినాయకుని సమక్షంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. 25 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో సుమారు 13 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 12 సంవత్సరాలు దేశ ప్రధానిగా కొన సాగడం ఒక చరిత్ర. గుజరాత్ ముఖ్య మంత్రిగా పనిచేసి ఆ రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిపారు. ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి ఇండియా నెంబర్ వన్ నినాదంతో పనిచేసి ఈ రోజు ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా మార్చారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న బాబ్రీ మసీద్.. అయోధ్య రామ మందిర్ ఘటనకు పరిష్కారం చూపారు. ఆర్టికల్ 370 రద్దుచేసి కాశ్మీర్లో శాంతిని నెలకొల్పారు. కరోనా సమయంలో ప్రధాని మోదీ చూపిన చొరవ అద్వితీయం. ఆ మహా గణపతి ఆశీర్వాదంతో మోదీ మరింత కాలం ప్రధానిగా కొనసాగాలని దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## ఆళ్ల నానికి మంత్రి పార్థసారథి నివాళులు

ఏలూరు (చైతన్యరథం): మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) భౌతికకాయానికి రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి నివాళులు అర్పించారు. శోకతప్తహృదయాలతో ఉన్న ఆళ్ల నాని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆళ్ల నానికి నివాళలు అర్పించేందుకు వచ్చిన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్‌ని మంత్రి పార్థసారథి వెంట ఉండి ఏలూరులోని నాని ఇంటికి తీసుకెళ్లారు. లోకేష్ ఏలూరులో ఉన్నంతవరకు నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసిన మంత్రి.. ఆళ్ల నాని అంత్య క్రియలకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆళ్ల నానికి డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), జిల్లా శాసనసభ్యులు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు నివాళులు అర్పించారు.



## దూండి గణేష్ వినాయకుడిని దర్శించుకున్న మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సితార్‌గ్రౌండ్‌లో దూండి గణేష్‌సేవాసమితి ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, విజయవాడ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే సుజనాచౌదరి, బీజేపీజిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ గురువారం దర్శించుకున్నారు.గణేష్ విగ్రహాన్ని దర్శించుకునేందుకువచ్చిన మంత్రికి, ఎమ్మెల్యేకి కమిటీసభ్యులు సాదరంగా ఆహ్వానం పలికారు. అదే విధంగా ప్రముఖ వ్యాపారవేత్త వేగా జ్యువలర్స్ అధినేత వనమా సుధాకర్,ఇతర ప్రముఖులు, నాయకులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన పేరు మీద అర్చన చేసి దీపజ్యోతిని వెలిగించారు.ఉదయం7.30గం.లకు ప్రారంభ పూజ జరిగింది. సాయంత్రం 6గం.ల నుండి విద్యార్థినుల నాట్యప్రదర్శన కార్యక్రమంజరిగింది. రాత్రి 7గంటలకు శ్రీ అనగాదేవి, దత్తాత్రేయస్వామి వార్ల వ్రతం జరిగింది. ప్రతీ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగాయని నిర్వాహకులు తెలిపారు. రాత్రి 9గం.లకు ప్రత్యేక హారతులు వాటి విశిష్టతను పాసెపల్లి దీప్తి తెలుపుతూ భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దూండీ గణేష సేవాసమితి కార్యవర్గసభ్యులు రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్, తెలుగుదేశంపార్టీ అధికారప్రతినిధి దూండీ రాకేష్, ప్రముఖ వ్యాపారస్తులు కొత్త ముక్తేశ్వర రావు, దరిశి వెంకటసుబ్బారావు, పేర్ల వెంకట రవి కుమార్, అలపాటి సత్యన్నారాయణరావు, సామ చైతన్య, నంబూరి నాగేశ్వరావు, వక్కలగడ్డ పవన్‌కుమార్, సి.ఎల్.అరుణ్‌కుమార్, ఆత్మకూరు శ్రీవాసరావు, కొల్లూరు లక్ష్మణ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

కాగా 5వ రోజు 18-09-2026 శుక్రవారం ఉదయం 7:30 గంటలకు ప్రథమ పూజకార్యక్రమం, 11 గంటలకు లలితా సహస్రనామ పారాయణం ఉంటుందని, సాయంత్రం 6:00 గంలకి వైభవలక్ష్మీ వ్రతం జరుగుతుందని దూండి రాకేష్ తెలిపారు. భక్తులు తప్పక విచ్చేసి స్వామివారి కృపకుపాత్రులు కావాలన్నారు.

## ప్రధాని మోదీ సహకారంతో
# వేగంగా 'పోలవరం'



- 'ఆశీర్వాద దీపం' కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు
- ప్రాజెక్ట్ వద్ద ప్రధాని జన్మదిన వేడుకలు

పోలవరం (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా పోలవరం ప్రాజెక్ట్ వద్ద మంత్రి రామానాయుడు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో పాటు ప్రాజెక్ట్ వద్ద పనిచేస్తున్న ఇంజనీర్లు, అధికారులు, సిబ్బందితో కలిసి గురువారం రాత్రి నిర్వహించిన 'ఆశీర్వాద దీపం' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం రాష్ట్రానికి, దేశానికి అత్యంత కీలకమైనదని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం ప్రాజెక్ట్ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గత పాలకుల హయాంలో పోలవరం ప్రాజెక్ట్ పూర్తవుతుందో లేదో అనే ప్రశ్నార్థక పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రాజెక్ట్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ అందిస్తున్న సహకారం, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర పర్యవేక్షణతో పోలవరం పనుల్లో వేగం పెరిగిందని మంత్రి అన్నారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

ప్రధాని మోదీ జన్మదినాన్ని పోలవరం ప్రాజెక్ట్ వద్ద జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి రామానాయుడు అన్నారు. దేశాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పోలవరం ప్రాజెక్ట్ వద్ద నిర్వహించిన 'ఆశీర్వాద దీపం' కార్యక్రమంలో ప్రార్థిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆయన నాయకత్వంలో భారతదేశం మరింత శక్తివంతమైన, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని ఆకాంక్షించారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించాలనే ప్రధాని మోదీ ఆలోచనలకు అనుగుణంగా దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆకాంక్షించారు.

## స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్
# 2047 లక్ష్య సాధనకు కృషి

- ప్రధాని మోదీ మరెన్నో ఏళ్లు కొనసాగాలి
- రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్ష
- ప్రధాని మోదీ, మంత్రి దుర్గేష్ బర్త్‌డే వేడుకలతో నిడదవోలులో పండగ వాతావరణం



నిడదవోలు (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు కృషి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటించారు. మంత్రి దుర్గేష్ జన్మదిన వేడుకలు తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో అభిమానులు, కార్యకర్తల భారీ జనసందోహం నడుమ గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. సర్వమత ప్రార్థనలతో ప్రారంభమైన ఈ వేడుకల్లో నియోజకవర్గ నలుమూలల నుంచి విచ్చేసిన అభిమానుల కోలాహలంతో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. ఇదే రోజు దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం కూడా కావడంతో ప్రధానికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మరొక కేక్‌ను కట్ చేశారు.

### ప్రధాని ఆయురారోగ్యాలతో ఉండాలి

వేడుకల్లో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... దేశాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో నిలుపుతున్న ఉక్కు మనిషి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి 'ఆయుష్మాన్ భవ' అని ప్రతి ఒక్కరూ ఆశీస్సులు అందజేయాలన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మరో 25 ఏళ్ల పాటు దేశాన్ని ఆయనే పరిపాలించాలని కోరుకుంటున్నాను. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని (ముఖ్యమంత్రిగా, ప్రధానిగా) పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం జరుగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, తదితర పలు సేవా కార్యక్రమాలను చేపట్టనుందని తెలిపారు.. ప్రజానీకం అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అవ్వాలని పిలుపునిచ్చారు.

### స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనే ధ్యేయం

దేశ ప్రధాని ఆకాంక్షించిన 'వికసిత్ భారత్ 2047', ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించిన 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాలను సాధించడమే మన అందరి ప్రధాన ధ్యేయమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. తనకు మంత్రి పదవిని కల్పించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, తనను విశ్వసించి గెలిపించిన నిడదవోలు నియోజకవర్గ ప్రజలకు, అలాగే ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించిన అభిమానులు, జనసేన-కూటమి కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### భారీ బైక్ ర్యాలీ - నీరాజనాలు పట్టిన ప్రజలు

అంతకుముందు విజ్జేశ్వరం నుండి నిడదవోలు వరకు వేలాది మంది అభిమానులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా కారు పై నిలబడి దాదాపు 10 కిలోమీటర్ల మేర ప్రజలకు అభివాదం చేస్తూ మంత్రి దుర్గేష్ నిడదవోలు పట్టణంలోకి ప్రవేశించారు. మార్గమధ్యంలో అభిమానులు, ప్రజలు గజమాలలతో ఆయనకు ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యసాధనలో
# ప్రధాని మోదీ కీలక సంస్కరణలు

- మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): దేశ పాలనలో ప్రధాని నరేంద్ర మోదీఅనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కొనియాడారు. గురువారం ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా ఆయనకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. మోదీ అధికారంలోకి వచ్చాక జీఎస్‌టీ, డిజిటల్ గవర్నెన్స్, ప్రత్యక్ష నగదు బదిలీ వంటి సంస్కరణలతో పాలనా వ్యవస్థలో కీలక మార్పులు వచ్చాయన్నారు. జన్‌ధన్, ఆధార్, డిజిటల్ చెల్లింపుల విస్తరణతో సామాన్యులను ఆర్థిక వ్యవస్థలో మరింతగా భాగస్వాములను చేశారన్నారు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలతో దేశీయ తయారీ, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, మెట్రో వ్యవస్థల విస్తరణతో దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేశారు. సాంకేతికత ఆధారిత పాలన, యూపీఐ వంటి డిజిటల్ వ్యవస్థలతో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేశారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యంగా దేశాన్ని ప్రధాని మోదీ ముందుకు నడిపిస్తున్నారు. ప్రధాని మోదీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు దేశానికి సేవలందించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

## మధ్యప్రాచ్య, దూరప్రాచ్యంలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా
# రావి రాధాకృష్ణ పదవీ బాధ్యతల స్వీకరణ



అమరావతి (చైతన్యరథం): భారతదేశానికి ఆర్థిక పట్టుకొమ్మలుగా భావించే మధ్యప్రాచ్య (మిడిల్ ఈస్ట్), దూర ప్రాచ్య (ఫార్ ఈస్ట్) దేశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులయిన రావి రాధాకృష్ణ గురువారం మంగళగిరిలో అధికారికంగా పదవీ భాధ్యతలు స్వీకరించారు.

ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రవాసీ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎన్నార్టీఎస్ చైర్మన్ డాక్టర్ వేమూరు రవి, తెలుగుదేశం పార్టీ ఎన్నారై గ్లోబల్ చీఫ్ డాక్టర్ పి.గురురాజ, రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మెన్ కె.బుచ్చిరాం ప్రసాద్, ఏపీ ఎన్నార్టీఎస్ డైరెక్టర్ నాగేంద్ర బాబు అక్కలి, పార్టీ సీనియర్ ప్రవాసీనాయకులు చప్పిడి రాజశేఖర్,సౌదీ అరేబియా, కువైత్ తెలుగుదేశం ప్రవాసీ ప్రముఖులు జానీ బాషా, పార్టీ నాయకులు ముజ్జమ్మీల్, నాగరాజు, కుదరవెల్లి సుధాకర్‌రావు పాల్గొన్నారు.

గల్ఫ్, అరబ్, ఇజ్రాయిల్, సింగపూర్, మలేషియా, జపాన్, దక్షిణ కొరియా, చైనా, తైవాన్, తదితర దేశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పక్షాన వ్యవహారాలను పరిశీలిస్తూ ఈ దేశాలతో మైత్రిని బలోపేతం చేసే ప్రభుత్వ ప్రతినిధిగా రాధాకృష్ణ వ్యవహరిస్తారు.

గతంలో గల్ఫ్ దేశాలతో కూడిన మధ్యప్రాచ్య దేశాలకు మాత్రమే ఈ రకమైన ప్రత్యేక ప్రతినిధి హోదా ఉండగా ఆ పదవిలో దుబాయిలోని ప్రవాసీయుడు సినీ నటుడు అక్కినేని నాగార్జున వియ్యంకుడు, తెలుగు తెలియని జుల్ఫీ రవ్డీజిని అప్పటో వైఎస్ జగన్ ప్రభుత్వం నియమించింది.

సౌదీ అరేబియాలోని చమురు రంగంలో పారిశ్రామికవేత్త అయిన రాధాకృష్ణ స్వస్థలం కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం. గల్ఫ్‌లో తెలుగుదేశం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు.

# చెప్పిన అబద్ధమే 100 సార్లు చెప్పడం జగన్ నైజం

- డీఎస్సీ ఆరోపణలపై ఒక్క రుజువు చూపనందున డీఎస్సీపై వేసిన కేసుల్ని కొట్టివేసిన హైకోర్టు.
- డీఎస్సీ ఆరోపణలపై లోకేష్ సమాధానం ఇచ్చారు, మరి ఏపీపీఎస్సీ కుంభకోణంపై జగన్ ఎందుకు మాట్లాడటంలేదు?
- ఏపీపీఎస్సీ కుంభకోణం డైవర్షన్ కోసమే డీఎస్సీ మీద నిరాధార నిందలు
- తన అవలక్షణాలు ఎదుటివారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే 100 సార్లు చెప్పడం జగన్ నైజం

| వైసీపీ అబద్ధం | నిజం |
|---|---|
| పేకాట ఆడిన వారికీ ఉద్యోగాలు కట్టబెట్టారని దుష్ప్రచారం | - బ్రిడ్జ్ అనేది అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (IOC), ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఏషియా గుర్తించిన వ్యూహాత్మక మైండ్ స్పోర్ట్.<br>- కేంద్ర ప్రభుత్వం గెజెట్ ద్వారా ఆమోదించిన 65 క్రీడల్లో ఇది ఒకటి.<br>- అసలు మెగా డీఎస్సీలో బ్రిడ్జ్ కోటా కింద ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదు, దరఖాస్తులే రాలేదు. |
| టెట్ రాయకుండానే ఉద్యోగాలు ఇచ్చారు | - నిబంధనల ప్రకారం టెట్ రాసినవారికే ఉద్యోగాలు ఇచ్చారు. |
| కమ్మవారికే ఉద్యోగాలు కట్టబెట్టారు | - కాపు సామాజిక వర్గం: 16 మంది<br>- రెడ్డి సామాజిక వర్గం : 10 మంది<br>- కమ్మ సామాజిక వర్గం: 9 మంది |
| లోకేష్ తోడల్లుడు ఎంపీ భరత్ కోకో అధ్యక్షుడిగా ఫేక్ సర్టిఫికెట్స్ ఇచ్చారు | - 2025 సమయంలో భరత్ కోకో ఫెడరేషన్ అధ్యక్షుడుగా లేరు. |
| ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ద్వారా పేపర్లు లీక్ చేశారు | - పరీక్షలను TCS iON జాతీయ ప్రమాణాలతో నిర్వహించింది.<br>- 42 వేల ప్రశ్నల బ్యాంక్ ఇద్దరు రెగ్యులర్ అధికారుల ఎన్‌క్రిప్షన్‌లో ఉంటూ, రోజా పాస్‌వర్డ్‌లు/జంబ్లింగ్ పద్ధతిలో నడిచింది; లీకేజీ అసాధ్యం. |
| టాప్ ర్యాంక్ వచ్చిన నవీన్‌కు ఉద్యోగం ఇవ్వలేదు | - నవీన్ సర్టిఫికెట్ల పరిశీలన/కౌన్సెలింగ్‌కు గైర్హాజరయ్యారు.<br>- నిబంధనల ప్రకారం గైర్హాజరైతే నియామకం చెల్లదు.<br>- దీనిపై కోర్టు కూడా స్టే ఇవ్వలేదు. |

| వైసీపీ అబద్ధం | నిజం |
|---|---|
| జూడో సర్టిఫికెట్లు నకిలీవని ఆరోపణ | - శాప్ (SAAP) జాబితాలో కానీ, హైకోర్టులోని 69 పిటిషన్లలో కానీ జూడో సర్టిఫికెట్లు నకిలీవని ఎక్కడా రుజువు కాలేదు. |
| ఎమ్మెల్యే కూన రవికుమార్ సంతకాలతో బోగస్ ఉద్యోగాలు | - సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధికారిక లేఖ ద్వారానే ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు పరిశీలన బాధ్యత అప్పగించింది.<br>- ఇందులో రాజకీయ ప్రమేయం లేదు. |
| గోల్డ్ మెడలిస్ట్ దుర్గయ్యకు ఉద్యోగం నిరాకరణ | - 32వ నేషనల్ గేమ్స్‌కు సంబంధించిన అవసరమైన ధ్రువీకరణ వివరాలు సమర్పించలేదు.<br>- హైకోర్టు ఆదేశాల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించినా రికార్డులు సరిపోలలేదు. |
| బోగస్ EWS సర్టిఫికెట్లతో బీసీలకు ఓసీ-EWS కింద ఉద్యోగాలు | - ధ్రువపత్రాలను 7 దశల్లో పరిశీలించారు.<br>- ఫిర్యాదులు రాగానే రెవెన్యూ శాఖ ద్వారా పునఃపరిశీలనకు ఆదేశించి నిబంధనల మేరకే చర్యలు తీసుకున్నారు |
| 6,100 పోస్టుల నోటిఫికేషన్‌ను కక్షపూరితంగా రద్దు చేశారు | - గత నోటిఫికేషన్‌లో నిబంధనలు, హారిజాంటల్ రిజర్వేషన్లు పాటించకపోవడంతో హైకోర్టు స్టే ఇచ్చింది.<br>- కూటమి ప్రభుత్వం ఆ చిక్కులు తీర్చి పోస్టులను 16,347కు పెంచింది |
| హారిజాంటల్ రిజర్వేషన్‌తో అన్యాయం చేశారు | - ఈ పరిస్థితికి కారణమైన హారిజాంటల్ రిజర్వేషన్ జీవో 77 తెచ్చింది గత ప్రభుత్వమే.<br>- నిబంధనల ప్రకారం రోస్టర్ చివరి స్థానాల్లో సర్దుబాటు చేసి, పారదర్శకంగానే ఎంపికలు జరిగాయి. |

# యువత భవితకు భరోసా

***డీఎస్సీపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు తెలుగుదేశం పార్టీ 'యువత భవితకు భరోసా' కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ నెల 16 నుంచి 29వ తేదీ వరకు టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. యూనివర్సిటీలు, కాలేజీలు, విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి వాస్తవాలపై అవగాహన కల్పిస్తారు.***

- యువత భవిత లోకేష్ తోనే సాధ్యం.
- జాబు కావాలంటే బాబు ఉండాలి.
- మెగా డీఎస్సీపై మాట తప్పిన సైకో.
- డ్రగ్స్, గంజాయితో యువతను నిర్వీర్యం చేసిన జగన్.
- యువగళం హామీ మేరకు తొలి ఏడాదే మెగా డీఎస్సీ ద్వారా 16వేల నియామకాలు.
- 1,523 హయ్యర్ ఎడ్యుకేషన్ పోస్టులకు మే 15, 2026న విడుదల.
- ఏపీపీఎస్సీ ద్వారా 892 ఉద్యోగాల భర్తీకి 20 నోటిఫికేషన్లు విడుదల.
- ఏపీపీఎస్సీ ఇతర నియామక ఏజెన్సీల ద్వారా భర్తీ చేసే నాన్ యూనిఫాం ఉద్యోగాలకు వయోపరిమితి 42 నుంచి 44 ఏళ్ల కు పెంపు.
- 26 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి 23 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించిన కూటమి ప్రభుత్వం.
- రుజువులు చూపనందున డీఎస్సీపై వేసిన కేసుల్ని కొట్టివేసిన హైకోర్టు.
- ఏపీపీఎస్సీ కుంభకోణానికి ప్రాథమిక రుజువు వున్నందున గ్రూప్ -1 అధికారుల్ని లూప్ లైన్ లో పెట్టిన గౌరవ హైకోర్టు తీర్పు.
- ఏపీపీఎస్సీ కుంభకోణం డైవర్షన్ కోసమే డీఎస్సీ నిరాధార నిందలు.

## గ్రూప్-1 లో 150 కోట్ల కుంభకోణం చేసిన జగన్ ముఠా

- డిప్యూటీ కలెక్టర్ పోస్ట్ ఒక్కొక్కటి రూ.2.5 కోట్లకు అమ్మకం.
- ఆర్. టి. ఓ పోస్టు రూ.కోటి.
- డి.ఎస్.పి పోస్టు రూ.50 లక్షలు.
- పై విధంగా రూ.150 కోట్ల కుంభకోణం జరిగిందని నిర్ధారణ అయ్యింది.

## సిట్ చార్జ్ షీట్ లో పేర్కొన్న రుజువులు

- సిట్ పరిశీలించిన 736 మంది అభ్యర్థుల్లో 718 మంది ఓఎంఆర్ షీట్లల్లో దిద్దుబాట్లు, మార్పులు జరిగాయి.
- వాటిల్లో 197 మంది మార్కులు పెరిగాయి. 222 మంది మార్కులు తగ్గాయి.
- కొన్ని జవాబు పత్రాల్లో సంతకాలు సరిపోల లేదు-అనధికార ఇంక్ వాడారు.
- ఫోరెన్సిక్ రిపోర్టులో ఓఎంఆర్ షీట్లలో దిద్దుబాట్లతోపాటు ఓవర్ రైటింగ్ మార్పులున్నాయి.
- ప్రభుత్వ స్ట్రాంగ్ రూంలో ఉండాల్సిన గ్రూప్-1 జవాబు పత్రాలు ప్రైవేట్ రిసార్ట్ హాయ్ లాండ్‌లో 84 రోజులు ఉంచడం తీవ్రమైన విషయం.
- గ్రూప్-1 మూల్యాంకనంలో అనధికార వ్యక్తుల పాత్ర వుందని సిట్ తేల్చింది.
- మూల్యాంకనంలో 10వ తరగతి, ఇంటర్ చదివిన వాళ్లు, ఎలక్ట్రీషియన్లు, సెక్యూరిటీ గార్డులు, క్లర్క్ లు పేపర్లు దిద్దారని సిట్ నిర్ధారించింది. ఇలా ఎన్నో నిబంధనలు అతిక్రమించారు.

## హైకోర్టు ఆదేశాలు

- గ్రూప్-1 మూల్యాంకనంలో అవకతవకలపై విచారణ కు సిట్‌ను ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించింది.
- హైకోర్టు ఉత్తర్వుల్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. అక్రమాలకు సంబంధించి అప్పటి ఏపీపీఎస్సీ కార్యదర్శి పీఎస్ఆర్ ఆంజనేయులు సహా పలువురికి బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది.
- గ్రూప్-1లో ఎంపిక అయిన 165 మందిని నాన్ ఫోకల్ పోస్టులకు బదిలీ చేయమని హైకోర్టు ఆదేశించింది.
- ఏపీపీఎస్సీ గ్రూప్-1లో కుంభకోణానికి సంబంధించి పై విధంగా ఎన్నో ప్రాథమిక ఆధారాలు స్పష్టమయ్యాయి-దీనికి బాధ్యత నాటి సీఎం జగన్ దే.
- ఏపీపీఎస్సీ గ్రూప్-1లో కుంభకోణం నుండి ప్రజాదృష్టి మళ్లించడానికి దొంగే దొంగ..దొంగ.. అన్న తీరుగా డీఎస్సీ పై జగన్ నిందలు వేస్తున్నారు.
- హైకోర్టులో డీఎస్సీ పై చేసిన ఆరోపణలకు ఒక్కదానికి కూడ రుజువు చూపలేక జగన్ చేతులెత్తేశారు. తన అవలక్షణాలు ఎదుటివారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే 100 సార్లు చెప్పడం జగన్ నైజం.

### సేవా సంకల్ప్ అభయాన్‌తో

# ప్రతి ఇంటా అభివృద్ధి వెలుగు

**- మంత్రి నారాయణ ఆకాంక్ష - నెల్లూరులో ఆశీర్వాద దీపం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**



నెల్లూరు (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వ పిలుపుతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలో చింతారెడ్డిపాలెంలోని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ క్యాంపు కార్యాలయంలో గురువారం 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నేతలతో కలిసి మంత్రి నారాయణ కొవ్వొత్తులు వెలిగించి సేవాసంకల్ప్ అభయాన్ కి మద్దతు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు దీపాలు వెలిగించి సేవా సంకల్ప్ అభయాన్‌కు మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. అర్హుడైన ప్రతి పేదవాడి ఇంటికి ప్రభుత్వ పథకం చేరినప్పుడే దాని అసలైన ప్రయోజనం నెరవేరుతుందని చెప్పారు. సేవా సంకల్ప్ అభయాన్ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. సేవ, సంక్షేమం, ప్రజా భాగస్వామ్యంతో పాటు 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ సాధ్యమవుతుందని మంత్రి అన్నారు. లబ్ధిదారుల ఇళ్లలో వెలిగిన సేవా సంకల్ప్ అభయాన్ దీపం నుంచి ప్రతి ఇంట్లో అభివృద్ధి వెలుగు రావాలన్న సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. మహిళలు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు దేశ నిర్మాణంలో తమ వంతు భాగస్వామ్యం అందించాలని కోరారు. నెల్లూరు సిటీ నుంచి వికసిత్ భారత్ నిర్మాణంలో తమ వంతు భాగస్వామ్యాన్ని చాటుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

### మచిలీపట్నం వచ్చే ప్రతి ఆర్టీసీ సర్వీసు

## మంగినపూడి తీరం వరకు పొడిగింపు

**- మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**



మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్ర నలుమూలల నుండి మచిలీపట్నం వచ్చే ప్రతి ఆర్టీసీ బస్సు సర్వీసును మంగినపూడి సముద్ర తీరం వరకు పొడిగించినట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సాగర తీర మహా గణపతి మహోత్సవాలు ముగిసే వరకు ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయన్నారు. పర్యాటకులు, భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మచిలీపట్నంలో పర్యాటకాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా చేపట్టిన సాగర తీర మహాగణపతి నవరాత్రులకు రాష్ట్రం నాలు మూలల నుండి భారీగా ప్రజలు తరలివస్తున్నారు. వారికి రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడటం లక్ష్యంగా ఆర్టీసీ ఈ ఏర్పాటు చేసిందని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు.

### టీడీపీ కేంద్ర కార్యాలయంలో

## భగవాన్ విశ్వకర్మకు నివాళులు



అమరావతి (చైతన్యరథం): విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో భగవాన్ విశ్వకర్మకు పార్టీ నేతలు ఘనంగా నివాళు లర్పించారు. శాప్ చైర్మన్ రవి నాయుడు, మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, శ్రీశైలం బోర్డు మెంబర్ ఏవి రమణ, తదితరులు విశ్వకర్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# వామపక్ష మేధావి అంధత్వానికి నిదర్శనం!

రాష్ట్రంలో వర్షాలు పడక, వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే దానికి ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబు నాయుడిని బాధ్యులను చేయడం వామపక్ష మేధావుల దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. 'ప్రజాశక్తి' పత్రికలో చంద్రబాబును 'డ్రాట్ మ్యాన్ అంటూ ప్రచురితమైన వ్యాసం వామపక్ష మేధావి ఈర్ష్యకు, వక్రబుద్ధికి అద్దం పడుతోంది. దేశ వ్యాప్తంగా వున్న వర్షాభావ ప్రభావాన్ని ఒక్క ఆంధ్రప్రదేశ్ కే ముడిపెట్టి అపహాస్యం చేస్తూ వామపక్ష మేధావి ప్రజాశక్తి లో వ్యాసం రాయడం హాస్యాస్పదం. మూడు దశాబ్దాలుగా పెండింగ్ లో వున్న వెలిగొండ ప్రాజెక్ట్ మొదటి దశను పూర్తి చేయడం, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం అంటే మాటలు కాదు. దశాబ్దాల పాటు పాలించిన గత ప్రభుత్వాలు, ముఖ్యంగా గత మీ మిత్రపక్ష ప్రభుత్వం చేతకాని తనం వల్ల పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను చంద్రబాబు అధికారంలోకి రాగానే వేగవంతం చేసి జాతికి అంకితం చేస్తుంటే, ఆ అభివృద్ధిని చూసి మేధావికి కళ్లు మండి వికృత వ్యాసం రాశారా? దశాబ్దాలుగా ప్రాజెక్టులను పట్టిపీడించిన వారిని వదిలేసి, ప్రాజెక్టులు పూర్తి చేస్తున్న వారిపై విషం కక్కడం ఏమిటి? ప్రకృతి వైపరీత్యాలను, వర్షాభావ పరిస్థితులను కేవలం రాజకీయ విమర్శల కోసం వాడుకోవడం వామపక్షాలకు అలవాటుగా మారింది. రాష్ట్రంలో వర్షాలు తక్కువగా కురిశాయని, రిజర్వాయర్లలో నీటి మట్టాలు తగ్గాయని ఆరోపిస్తూ 'ప్రజాశక్తి'లో వచ్చిన వ్యాసం కేవలం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే తప్ప మరొకటి కాదు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పట్టుబట్టి ముందుకు తీసుకెళ్తున్నప్పుడు దాన్ని ఎకనామిక్స్ టైమ్స్ జాతీయ పత్రిక ప్రశంసించడం తప్పు ఎలా అవుతుంది? రాష్ట్రంలో నీటి పారుదల రంగంలో చేపడుతున్న చర్యలను గుర్తిస్తూ జాతీయ స్థాయి ఎకనామిక్స్ టైమ్స్ వంటి జాతీయ పత్రిక ప్రశంసిస్తే, దాన్ని జీర్ణించుకోలేక వామపక్ష మేధావులు బురదజల్లే ప్రయత్నం జెయ్యడం ఏమిటి?

అమరావతిలో ఈ నెల 10వ తేదీన జరిగిన కలెక్టర్ల సదస్సులో అధికారులు లేచి నిలబడి చప్పట్లు కొట్టడం కేవలం ఒక వ్యక్తికి ఇచ్చిన గౌరవం కాదు, కష్టకాలంలోనూ రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి, పెండింగ్ ప్రాజెక్టులను పరుగులు పెట్టించడానికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి దక్కిన గుర్తింపు. దీన్ని కూడా రాజకీయం చేసి, మంత్రులు చేయించారంటూ వక్రీకరించడం మీ కుత్సిత బుద్ధి రాజకీయాలకు పరాకాష్ట. భూగర్భ జలాలు పడిపోవడం, వర్షాలు కురవక పోవడం ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఇబ్బందులు. దేశమంతా వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిని కూడా చంద్రబాబు పైకి నెట్టడం మీ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. గత పాలకులు ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, తాగు, సాగు నీటి ప్రాజెక్టులను గాలికొదిలేస్తే, ఆ శిథిలాల నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు పడుతున్న శ్రమ మీకు కనిపించడం లేదా? ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌ను టెక్నాలజీ మ్యాప్‌లో నిలిపి 'సీఈఓ'గా గ్లోబల్ రికార్డు సృష్టించారు చంద్రబాబు. నేడు ఈ సంక్షోభ సమయంలోనూ నీటి వనరుల సద్వినియోగానికి, ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్దపీట వేస్తుంటే, జాతీయ స్థాయి 'ఎకనామిక్స్ టైమ్స్' వంటి జాతీయ పత్రిక 'వాటర్ మ్యాన్' అని కీర్తించింది. ప్రపంచ స్థాయి మేధావులు, జాతీయ మీడియా గుర్తించిన నిజాన్ని, వామపక్ష మేధావులు 'డ్రాట్ మ్యాన్' అంటూ ఎద్దేవా చేయడం మీ నిరాశా నిస్పృహలకు నిదర్శనం. ప్రజలు వర్షాల కోసం ఎదురుచూస్తుంటే, వామపక్ష మేధావులు మాత్రం బురదజల్లుడు రాజకీయాలు చేస్తున్నారు. గతంలో హైదరాబాద్‌ను టెక్నాలజీ మ్యాప్‌లో నిలిపిన చంద్రబాబు, నేడు నీటి పారుదల రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించలేకపోవడం వామపక్ష మేధావి అంధత్వానికి నిదర్శనం కాదా? ప్రకృతి సహకరించకపోయినా లభించిన కొద్దిపాటి నీటి వనరులను సద్వినియోగంచేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపించే ప్రయత్నం చేస్తుంటే, దాన్ని తక్కువ చేసి మాట్లాడటం కేవలం మీ రాజకీయ కుట్ర మాత్రమే. చంద్రబాబును'వాటర్ మ్యాన్' అని ఎవరు వర్ణించారు అన్నది కాదు ఇక్కడ. రాష్ట్రానికి సాగు నీటిని అందించే శాశ్వత ప్రాజెక్టులు నిర్మించేందుకు ఎవరు ఏం చేస్తున్నారు అన్నది చూడక పోవడం మీ అంధత్వానికి నిదర్శనం.

కాలం గడిచే కొద్దీ కాలగర్భంలో కలిసిపోతున్నా కమ్యూనిష్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలు విడనాడరు. వారి స్వార్ధపూరిత రాజకీయాలు ఆంధ్రప్రదేశ్ కి శాపంగా మారాయి. మంచి చేస్తున్న వారిని కూడా విమర్శించడం కమ్యూనిష్టులు నైజంగా మారింది. వారి స్వార్ధ రాజకీయాలు గమనించే వారిని ఎక్కడ వుంచాలో అక్కడే ఉంచుతున్నారు ప్రజలు. గతంలో వామపక్షాలు మాత్రమే నిజాలు చెబుతారనే నమ్మకం ప్రజల్లో ఉండేది. కానీ ఇప్పుడు అందరికన్నా వారే ఎక్కువ అబద్ధాలు ఆడుతున్నారు. కమ్యూనిజం కోసం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని కమ్యూనిస్టులు కలలు కంటున్నారు. కానీ వారిని దేశ ప్రజలు ఎప్పుడో మరచిపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాదు జాతీయ స్థాయిలో కూడా కమ్యూనిస్టుల అడ్రస్ గల్లంతు అయింది. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమ బెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. వామపక్షాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వారు సైద్ధాంతిక భావ దారిద్ర్యంతో బాధపడుతున్నారు. వారి పరిస్థితి ఏమిటో వారికే అర్థం కావటంలేదు. విగత జీవులుగా మారిన వామపక్షాలు చంద్రబాబును విమర్శించడమే లక్ష్యంగా నిత్యం ప్రజాశక్తిలో తప్పుడు కథనాలు రాస్తున్నారు. దశాబ్దాలుగా ప్రజల్లో నాటుకుపోయిన కంకి కొడవలి కనుమరుగు అయినా వారి నైజం మార్చుకోవడం లేదు. కమ్యునిస్టు భావజాలం వదిలిపెట్టి జగన్ రెడ్డి భావజాలం వంట పట్టించుకున్నారు. ఎంతో చరిత్ర గలిగిన కమ్యునిస్టులు జగన్ మాటున ఉనికిని కాపాడు కొనే దుస్థితి పట్టింది. ప్రతి విషయం చంద్రబాబు పైకి నెట్టి ఆయయను విమర్శించడమే పనిగా పెట్టుకొని నిత్యం ప్రజాశక్తిలో వికృతంగా తప్పుడు కథనాలు రాస్తూ ప్రజలను తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటి కైనా చంద్రబాబు పై తప్పుడు కథనాలు రాయడం మానుకోండి. దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టుల అడ్రస్ ఎందుకు గల్లంతు కావాల్సి వచ్చిందో తెలుసుకుని వ్యవహరించుట వారికే మంచిది.

**- నీరుకొండప్రసాద్**

# సేవే లక్ష్యంగా.. 2,600 వైద్య శిబిరాలు

- దశలవారీగా అన్ని ప్రభుత్వాసుపత్రుల్లోనూ నిర్వహణ
- ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానానికి గుర్తుగా సేవా కార్యక్రమాలు
- సమన్వయంతో పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- గన్నవరంలో తొలి వైద్య శిబిరం ప్రారంభించిన మంత్రి



గన్నవరం (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం, 25ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానానికి గుర్తుగా ప్రాథమికంగా రాష్ట్రంలో 2,600 వైద్య శిబిరాలనుప్రారంభించామని వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధులను తొలిదశలోనే గుర్తించడం,అవసరమైన వారికి వైద్యసలహా, చికిత్స అందించడం, అవసరమైతే ఉన్నత వైద్యకేంద్రాలకు పంపించి తదుపరి వైద్యం అందేలా చూడటమే ఈ శిబిరాల ప్రధాన ఉద్దేశమని చెప్పారు. క్రమంగా రాష్ట్రంలోని అన్నిరకాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావడంతోపాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం,చికిత్స అవసరమైన వారిని గుర్తించి నిరంతర వైద్య సంరక్షణ అందేలా చూడటానికి ఈ శిబిరాలు ఉపయోగపడతాయని మంత్రి వివరించారు. మోదీ జన్మదిన వేడుకల ను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా ప్రజలకు సేవ చేయడం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా రాష్ట్రంలో తొలి వైద్య శిబిరాన్ని గురువారం కృష్ణా జిల్లా గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంత్రి ప్రారంభించి మాట్లాడారు.

### దశలవారీగా 60 ఆసుపత్రుల ఉన్నతీకరణ

గ్రామస్థాయి నుంచే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా పేద కుటుంబాలకు వైద్య రక్షణ కల్పించడంతో పాటు వృద్ధులకు కూడా ఆరోగ్య భద్రతను విస్తరించారని చెప్పారు. గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయడం, వ్యాధులను ముందుగానే గుర్తించడం, అవసరమైన వారికి చికిత్స అందించడం, తదుపరి వైద్య సేవలను కొనసాగించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. జన ఔషధి కేంద్రాల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు మందులు అందుబాటులోకి తీసుకొచ్చారని వివరించారు.

రాష్ట్రంలో 60 ఆసుపత్రుల ఉన్నతీకరణకు ప్రతిపాదనలు అందాయని మంత్రి చెప్పారు. గన్నవరం ఏరియా ఆసుపత్రిలో ట్రామా కేర్, డయాలసిస్ కేంద్రం ప్రారంభానికి వచ్చే బడ్జెట్‌లో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### సేవా భావంతోనే జన్మదిన వేడుకలు

ప్రధానమంత్రి జన్మదిన వేడుకలను కేవలం ఉత్సవాలకు పరిమితం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం మంచి సంప్రదాయమని మంత్రి అన్నారు. వైద్య శిబిరాలతో పాటు రక్తదానం, ఆరోగ్య అవగాహన, ఇతర ప్రజా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం పనిచేయడమే నిజమైన ప్రజాసేవ అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

### కూటమి ప్రభుత్వాల సమన్వయంతో..

ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

కేంద్రం అందిస్తున్న సహకారాన్ని రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

### పేదల సంక్షేమమే ధ్యేయంగా..

ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో అడుగు పెట్టిన నాటి నుంచి పేదలు, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికి నేరుగా అందేలా చర్యలు చేపట్టారని చెప్పారు. పారదర్శక పాలనతోపాటు దేశ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారని వివరించారు.

### 'స్త్రీ శక్తి ' పథకంతో ఆసుపత్రుల్లో పెరిగిన ఓపీ

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కుటుంబాలను బలోపేతం చేయడానికి మార్గమని భావించి కేంద్రప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు, రుణ సదుపాయాల ద్వారా మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి కనీస మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి 'పథకం (ఉచిత బస్సు ప్రయాణం) ద్వారా మహిళలకు అందుతున్న ప్రయోజనాలతో ఆసుపత్రుల్లో ఓపీ కూడా పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు, ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, వైద్య శిబిరాల నిర్వహణ రాష్ట్ర పర్యవేక్షకుడు డాక్టర్ సతీష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చెప్పిన అబద్ధాన్నే 100 సార్లు చెప్పడం జగన్ నైజం

- గ్రూప్- కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే డీఎస్సీపై నిందలు
- గ్రూప్-1 స్కామ్‌పై జగన్ ఎందుకు నోరు మెదపడం లేదు?
- డీఎస్సీపై మంత్రి లోకేష్ సవాల్‌కు గొడ్డలి పార్టీ స్పందించాలి
- టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్

అమరావతి (చైతన్యరథం): వైసీపీ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్ 1 కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే డీఎస్సీ పై జగన్ పదే పదే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్రకార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పారదర్శకంగా నిర్వహించిన 15,941 ఉపాధ్యాయ ఉద్యోగాల నియామకంపై నిరాధారమైన ఆరోపణలు చేసేందుకు జగన్ రెడ్డికి కొంచెమైనా సిగ్గుందా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు పదేపదే వివరణలు ఇచ్చినా వినిపించుకోనట్లు నటిస్తూ తిరిగి తిరిగి అవే ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ విషయంలో చర్చకు రావాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పది సార్లు సవాలు విసిసారన్నారు. లోకేష్ సవాల్ కు జగన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ఒకే అబద్ధాన్ని వందసార్లు చెబుతూ పేపర్ లీక్, కులపరమైన నియామకాలు, అవినీతి వంటి పొంతనలేని ఆరోపణలు చేస్తున్నారు. డీఎస్సీలో ఏ విధమైన అక్రమాలు జరగలేదని ప్రభుత్వం ఆధారాలతో సహా నిరూపిస్తూ వస్తోంది. డీఎస్సీపై వైసీపీ నాయకులు వేసిన 320 కేసులను కోర్టులు కొట్టిసింది. అయినా ప్రభుత్వ వివరణలను పరిగణలోకి తీసుకోకుండా ఉన్నతాధికారులైన మహిళా అధికారులపైనే తిరిగి విమర్శలు చేస్తున్నారని రాజేష్ తప్పుబట్టారు.

### ఏపీపీఎస్సీ కుంభకోణంపై జగన్ మౌనం

జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు హైకోర్టు నియమించిన సిట్ విచారణలో స్పష్టమైన సాక్ష్యాధారాలు, ఫోరెన్సిక్ ఆధారాలతో రుజువైంది. సిట్ తన రిపోర్ట్‌ను హైకోర్టుకు సమర్పించింది. ఆ ప్రక్రియలో ఎంపికైన 165 మంది ఉన్నతాధికారులను అప్రధాన్య పోస్టులకు పంపాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. నాటి కార్యదర్శి పీఎస్ఆర్ అంజనేయులు అరెస్ట్ అయ్యారు. వారి బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టు తిరస్కరించాయి. ఇంత స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నా జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు, వారి మీడియా ఒక్కసారి కూడా స్పందించలేదని రాజేష్ ధ్వజమెత్తారు.



### స్పోర్ట్స్ కోటాలో వాస్తవాలు

డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో 382 నియామకాలు జరిగాయి. వీటిలో బీసీలు వర్గానికి చెందిన 196 మంది, ఎస్సీ వర్గానికి చెందిన 112 మంది, ఎస్టీలు 29 మంది ఉండగా ఓసీ వర్గం 42 మంది మాత్రమే (కాపు 16, రెడ్డి 10, కమ్మ 9). ఇందులో బలహీన వర్గాలకు, ముఖ్యంగా ఎస్సీలకు అత్యధిక ప్రయోజనం కలిగింది. ఇలాంటి వాస్తవాలను విస్మరించి బలహీన వర్గాల క్రీడాకారులను అవమానించేలా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారని రాజేష్ మండిపడ్డారు.

### యువతను మోసం చేసిన జగన్

2019 ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని, మెగా డీఎస్సీ నిర్వహిస్తానని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, ప్రత్యేక హోదా సాధిస్తానని యువతను మభ్యపెట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. యువత నిరసన వ్యక్తం చేస్తే అరెస్టులు, అటెంప్ట్‌టు మర్డర్ కేసులు పెట్టారు. గతంలో ఎన్టీఆర్ హయంలో 3 సార్లు, చంద్రబాబు నాయుడు హయంలో 9 సార్లు డీఎస్సీ నిర్వహించారు. కానీ ఐదేళ్లు పాలించి ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వని ఏకైక అసమర్థ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వం 145 రోజుల్లో డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తి చేసి యువతకు న్యాయం చేసింది. ఇలాంటి పారదర్శక ప్రక్రియను వివాదాస్పదం చేస్తూ ఏపీపీఎస్సీ కుంభకోణం నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. హైకోర్టు సిట్ రిపోర్ట్ నేపథ్యంలో ఏపీపీఎస్సీ గ్రూప్-1లో జరిగిన అవకతవకలపై జగన్మోహన్ రెడ్డి స్పందించాలి. రాష్ట్ర యువతకు సమాధానం చెప్పాలి. ఎవరెంత దుష్ప్రచారం చేసినా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, యువత భవిత కోసం కృషి చేస్తూనే ఉంటుందని రాజేష్ స్పష్టం చేశారు.

చైతన్యరథం

## గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఎల్ఓసీ చెక్కులు పంపిణీ



నూజివీడు (చైతన్యరథం): ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గురువారం ఎల్ఓసీ చెక్కులను అందజేశారు. చిన్న ఆగిరిపల్లి గ్రామానికి చెందిన పల్లగాని వీర రాఘవమ్మకి రూ.2,01,460, బొద్దనపల్లి గ్రామానికి చెందిన పోతనబోయిన జ్యోతికి రూ.1,51,469, కనసానపల్లి గ్రామానికి చెందిన కుంభ వెంకటేశ్వరమ్మకి రూ.1,26,365, అన్నవరం గ్రామానికి చెందిన పల్లి సాయి కళ్యాణ్‌కి రూ.1,38,553, దిగవల్లి గ్రామానికి చెందిన బూరుగు ప్రతాప్ కుమార్‌కి రూ.2,51,460 విలువైన ఎల్ఓసీ చెక్కులను మంత్రి పార్థసారథి అందజేశారు. మొత్తం రూ.8,69,307 విలువైన ఎల్ఓసీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఎల్ఓసీ మంజూరు చేయించి ఆర్థికంగా అండగా నిలిచిన మంత్రి పార్థసారథికి కృతజ్ఞతలు తెలిపారు.

# గత ప్రభుత్వంలో తప్పుడు కేసులతో వేధింపులు

- 21 ఏళ్లుగా సాగు చేస్తున్న మామిడి తోట ధ్వంసం
- ఫేక్ అసెస్మెంట్ నంబర్‌తో రిజిస్ట్రేషన్.. కుటుంబ ఆస్తి కాజేసిన సోదరుడు
- రైస్ మిల్లు పేరుతో భూ దందా.. ప్రశ్నించినందుకు దాడి
- వితంతువు భూమిపై కబ్జాదారుల కన్ను
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన కార్పొరేషన్ చైర్మన్లు మన్నె సుబ్బారెడ్డి, నీలాయపాలెం విజయ్ కుమార్



అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై విన్నవించుకున్నారు. ఏపీ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డి, బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్.. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

పల్నాడుజిల్లా క్రోసూరు మండలం గాదెవారిపాలెం గ్రామానికి చెందిన నాగమల్లేశ్వరి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో తమ కుటుంబానికి చెందిన పట్టా భూమిని ఆనుకుని సర్వే నంబర్ 930/1 పరిధిలో సుమారు 1.72 ఎకరాల పోరంబోకు భూమి ఉందన్నారు. గత 20సంవత్సరాలుగా ఆభూమిని ఆధీనంలో ఉంచుకుని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ కోసం గ్రావెల్ తవ్వకాల పేరుతో తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు. తమ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా వివిధ సెక్షన్ల కింద తప్పుడు కేసులు బనాయించి తీవ్ర వేధింపులకు గురిచేశారు. తగు చర్యలు  తీసుకుని ఆ భూమికి పట్టా ఇప్పించి న్యాయం చేయాలని అభ్యర్థించారు.

అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం తిరుమల పల్లి గ్రామానికి చెందిన మునిస్వామి విజ్ఞప్తి చేస్తూ.. తమగ్రామంలో సర్వే నంబర్ 368/4 పరిధిలో తనకు 1.72 ఎకరాల పుంజా భూమి ఉందన్నారు. సదరు భూమిలో గత 21 సంవత్సరాలుగా మామిడి చెట్లు పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ఇటీవల అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తోటపై దాడి చేసి మామిడి చెట్లను, కాయలను ధ్వంసం చేశారు. అడ్డుకోబోయిన తనతోపాటు భార్య శ్రీదేవిపై కూడా గ్రామస్థుల సమక్షంలోనే విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ ఘటనపై చౌడేపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ తమకు సరైన న్యాయం జరగలేదు. పైగా గ్రామంలో తమ పొలం పనులకు కూలీలను కూడా రానివ్వకుండా ప్రత్యర్థులు బెదిరిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం మందపాడు గ్రామానికి చెందిన బిళ్ళా సాగర్ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నంబర్ 92/1దీలో తమ తల్లి దివంగత బిళ్ళా శాంతమ్మ పేరిట ప్రభుత్వ బి-ఫారం పట్టా ద్వారా సంక్రమించిన 0.05 సెంట్ల స్థలంలో డాబా ఇల్లు ఉందన్నారు.. తల్లి శాంతమ్మ 2025 మే 18న ఎటువంటి వీలునామారాయకుండా మరణించారు. ఆమెకు మొత్తం 9మంది సంతానం (కుమారులు, కుమార్తెలు) ఉండగా, అందరికీ ఆఆస్తిపై చట్టబద్ధమైన సమాన హక్కులు ఉన్నాయి.అయితే, సోదరుల్లో ఒకరు పంచాయతీలో లేని తప్పుడు అసెస్మెంట్ నంబర్(నం. 38)తో ఫేక్ ఇంటి పన్ను రసీదును సృష్టించి, సర్వే నంబర్ 188గా చూపిస్తూ నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అతడి భార్య పేరిట అక్రమంగా దఖలు రిజిస్ట్రేషన్ చేయించారు.సదరు నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలను ఆధారంగాచేసుకుని సత్తెనపల్లిలోని ఫైవ్ స్టార్ బ్యాంక్ నుంచి ఇతర వారసులకు ఎలాంటి సమాచారం లేకుండా రూ.4,00,000లోను కూడా తీసుకున్నారు. ఇంటి నిర్మాణం నాటి నుంచి నేటి వరకు అసలైన రికార్డులు తమ తల్లి శాంతమ్మ పేరిటే ఉన్నాయని గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పష్టమైన నివేదిక ఇచ్చారు. ఈ మోసంపై మేడికొండూరు, నరసరావుపేట పోలీస్ స్టేషన్లతోపాటు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు సరైనవిచారణ జరపకుండా కాలయాపన చేస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పల్నాడుజిల్లా కారంపూడి మండలం నరమాలపాడు గ్రామానికి చెందిన బండ్ల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తమగ్రామ పరిధిలోని సర్వే నంబర్ 252/సి1లో 0.93 సెంట్ల భూమిని 1938లో (డాక్యుమెంట్ నం. 664/1938) తమ పూర్వీకులకు గిఫ్ట్‌గా ఇచ్చారన్నారు. అప్పటి నుంచి ఆ భూమి తమ ఆధీనంలోనే ఉంటూ 1బీ ,అడంగల్ రికార్డులు తమ పేరిటే ఉన్నాయి. అయితే, 1999లో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తమస్థలంలోని 440చదరపుగజాలను ఇద్దరు వ్యక్తులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. ఆ తర్వాత అందులో రైస్ మిల్’ నిర్మించి, 2011లో మొత్తం 1,291చదరపు గజాలస్థలాన్ని (రైస్ మిల్లుతో పాటు తమ మిగిలిన ఖాళీ స్థలాన్ని కలిపి) ఒప్పిచర్లకు చెందిన మరో వ్యక్తికి అక్రమంగా విక్రయించారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్లను ప్రశ్నించినందుకు తనపై పోలీసులతో ఒత్తిడి తెచ్చి, చిత్రహింసలకు గురిచేసి తీవ్రంగా గాయపరిచారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం అంజిలం గ్రామానికి చెందిన  గెమ్మెలి కొండమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త గెమ్మెలి వరహాల నాయుడు (దివంగతుడు) పేరిట వ్యవసాయభూమి ఉందన్నారు. భర్త మరణానంతరం సదరు పట్టా భూమిని తన పేరిట రెవెన్యూ రికార్డుల్లో మార్పించుకునేందుకు ప్రయత్నించగా, ఒక వ్యక్తి ఆ భూమిని అక్రమంగా కబ్జా చేశాడు. తమ వద్ద సక్రమమైన పట్టా పత్రాలు ఉన్నప్పటికీ, స్థానిక వీఆర్వో, తహసీల్దార్‌లకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అన్నమయ్యజిల్లా చిన్నమండెంమండలం మల్లూరు గ్రామానికి చెందిన నారాయణమ్మ విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబర్ 970లో తన భర్త కె. వెంకటాద్రి పేరున 3.97 ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. గత 30ఏళ్లుగా పక్కనే ఉన్న సర్వే నంబర్ 967, 968 తదితర పొలాల గుండానే రాకపోకలు సాగిస్తూ సాగు చేసుకుంటున్నాం. ఇటీవల ఆయా భూముల యజమానులు పొలంలోంచి ఉన్న దారిని పూర్తిగా మూసివేశారు. దీనివల్ల పంట పొలానికి వెళ్లేందుకు మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం రాచర్ల అరుంధతీవాడ గ్రామానికి చెందిన వీరమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి బీరదాల వెంకటస్వామికి సర్వే నంబర్ 23/3(23-2) పరిధిలో 1.24ఎకరాల భూమి ఉందన్నారు. ఆయన మరణానంతరం కుమార్తెలైన తాను, కడివెట్టి జ్యోతి వారసులుగా ఉన్నాం. ఇంట్లో మగదిక్కు లేకపోవడంతో మహిళలే జీవనం సాగిస్తున్నాం. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆ భూమిని ఆక్రమించుకుని తమకు దక్కకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారు. పొలం వద్దకు వెళ్తే దాడులు చేస్తూ భయాందోళనలకు గురిచేస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరుకు చెందిన పద్మావతి విజ్ఞప్తి చేస్తూ.. తనకు 35 సెంట్ల వ్యవసాయ భూమి ఉండగా, దానికి సంబంధించి సరైన లింకు డాక్యుమెంట్లు, రికార్డులు ఉన్నాయన్నారు. అదే సర్వే నంబరులో 10 సెంట్ల డాక్యుమెంట్‌ను చూపించి ఒక వ్యక్తి తన 35 సెంట్ల భూమిని కూడా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. పొలంలో తాత్కాలికంగా వేసుకున్న రేకుల షెడ్డును రాత్రికి రాత్రే అక్రమంగా కూల్చివేసి ఆస్తి నష్టం కలిగించారు. ఈ విషయమై అడిగితే రాజకీయ పలుకుబడితో బెదిరిస్తూ, తమపై దౌర్జన్యానికి దిగుతున్నారు. ఇప్పటికే నల్లపాడు పోలీస్‌స్టేషన్, జిల్లా ఎస్పీ, కలెక్టర్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులతో కలిసి తీవ్ర భయాందోళనల మధ్య గడుపుతున్నాం. తగుచర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు పులిపాటి జోత్స్న విజ్ఞప్తి చేస్తూ.. పట్టణంలోని సాంబశివనగర్‌లో డోర్ నంబర్ 2-690 పరిధిలో ప్రభుత్వం గతంలో కేటాయించిన నివాస స్థలంలో తాము ఇల్లు నిర్మించుకుని సుమారు 18 ఏళ్లుగా నివసిస్తూ, ఇంటి పన్ను తదితర రుసుములు చెల్లిస్తున్నామన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన స్థలం కావడంతో రిజిస్ట్రేషన్‌కు అనర్హమైనదిగా(సెక్షన్ 22ఏ నిషేధిత జాబితాలో)ఉంది.అయితే, ఈభూమిపై కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి, చట్టవిరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ జిల్లా రిజిస్ట్రేషన్ రద్దు కమిటీకి, జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు పీజీఆర్ఎస్ ద్వారా అర్జీలు సమర్పించినా అధికారులు ఎలాంటి విచారణ జరపలేదు. బాధ్యులకు నోటీసులు కూడా జారీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరుకు చెందిన చల్లగుండ్ల రాజేశ్వరి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త దివంగత చల్లగుండ్ల హనుమంతరావు పేరిట ముద్దేరు డొంక పరిధిలో 3.07 ఎకరాలు, వైకుంఠపురం డొంక పరిధిలో 2.30 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించి గతంలో ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్లు ఉన్నాయన్నారు. తన భర్త 2021లో మరణించారు. పెద్దగా చదువుకోకపోవడం వల్ల రెవెన్యూ ప్రక్రియలపై తనకు అవగాహన లేకపోయింది. భర్త మరణానంతరం ఆ భూమికి సంబంధించిన అడంగల్, 1-బీ, పట్టాదారు పాసుపుస్తకాలను చట్టబద్ధ వారసురాలిగా తన పేరిట మార్చాలని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న కూటమి ప్రభుత్వం

**●మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు మారాలి: ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): విద్యార్థులతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారి సందేహాలు, ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక విద్య తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఎంపీ చిన్ని సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు తమకు ఎదురవుతున్న సమస్యలను, భవిష్యత్తుపై ఉన్న సందేహాలను స్వేచ్ఛగా ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థుల నుంచి వచ్చిన ప్రతి ప్రశ్నను శ్రద్ధగా విన్న ఎంపీ చిన్ని, ఆయా అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ వారికి మార్గనిర్దేశం చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మంచి విద్యతో పాటు నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమని ఎంపీ చిన్ని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**విద్యా రంగంలో కూటమి ప్రభుత్వ ప్రత్యేక దృష్టి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎంపీ చిన్ని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం, నైపుణ్యాలను పెంపొందించడం, భవిష్యత్ ఉపాధి అవకాశాలకు విద్యార్థులను సిద్ధం చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూపొందుతున్నాయని ఎంపీ చిన్ని తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల్లోని విషయాలకే పరిమితం కాకుండా, ప్రస్తుత ప్రపంచ అవసరాలకు అనుగుణంగా జ్ఞానం, నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకునేలా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.

**చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధి కీలకం**

విద్యార్థులకు డిగ్రీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే నైపుణ్యాలు కూడా అవసరమని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నాలజీపై అవగాహన, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో విద్యా రంగంలో మరిన్ని మార్పులు, ఆధునిక విధానాలు అందుబాటులోకి రానున్నాయని ఎంపీ చిన్ని తెలిపారు. ప్రపంచ స్థాయి పోటీని ఎదుర్కొనేలా మన విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులు కూడా మార్పును స్వీకరించి, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు.

**విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యత**

విద్యార్థులతో నేరుగా ముఖాముఖి నిర్వహించడం ద్వారా వారి ఆలోచనలు, ఆశయాలు, సమస్యలు తెలుసుకునే అవకాశం కలిగిందని ఎంపీ చిన్ని అన్నారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయాలని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. "నేటి విద్యార్థులే రేపటి సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి. వారికి నాణ్యమైన విద్య, సరైన మార్గదర్శకత్వం, అవసరమైన నైపుణ్యాలు అందితే భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలు సాధించగలరు" అని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.

# విద్యార్థుల ఉద్యోగ భవిష్యత్తుపై అవగాహన... భరోసా కల్పించిన ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గురువారం రణస్థలంలోని సాయి డిగ్రీ కాలేజ్ విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సమావేశం ద్వారా యువతకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, మెగా డీఎస్సీ, పోలీస్ నియామకాలు, జాబ్ క్యాలెండర్‌పై అవగాహన కల్పించడంతో పాటు, నియామక ప్రక్రియలో పారదర్శకతపై విద్యార్థులకు భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు ప్రతిభ ఆధారిత ఉద్యోగ నియామకాలకు కట్టుబడి ఉందని ఎంపీ తెలిపారు. అసత్య ప్రచారాలను నమ్మకుండా, యువత ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యాల సాధనకు సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ శ్రీలంక శ్యామలరావు, టీడీపీ సీనియర్ నాయకులు డీజీఎం ఆనందరావు, పిసిని జగన్నాథం నాయుడు, పిన్నింటి బానోజీ నాయుడు, వడ్డిపల్లి శ్రీనివాసరావు, మండపాక కనకారావు, పైడి అప్పడదొర, పిసిని ఆనిరి నాయుడు, దుమ్ము అశోక్, దన్నాన వంశీ, మజ్జి వెంకటరమణ, దుమ్ము రత్నరాజు, నడిపూరి శ్రీను తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాలు లభించినప్పుడే అభివృద్ధి ప్రయత్నాలకు సార్థకత

**● విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ వెల్లడి**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం నగరానికి కొత్త పరిశ్రమలు, సంస్థలను తీసుకురావడంతో పాటు వాటిలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే అభివృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాలకు పూర్తి సార్థకత లభిస్తుందని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ అన్నారు. డాక్టర్ వి.ఎస్. కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 'యువత భవితకు భరోసా' కార్యక్రమంలో విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి భవిష్యత్తు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై పలు అంశాలను వివరించారు. విశాఖపట్నంలో పరిశ్రమలు, కంపెనీలు, పెట్టుబడులు పెరగడానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించడం ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యత అని అన్నారు. అయితే పరిశ్రమలు ఏర్పాటవుతున్న సమయంలో స్థానిక యువతకు అవసరమైన నైపుణ్యాలు అందుబాటులో ఉండేలా చూడటం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థాయిలో కాకుండా, నగర అభివృద్ధిలో భాగస్వాములుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

**పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి**

ప్రస్తుత పరిస్థితుల్లో డిగ్రీతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని శ్రీభరత్ అన్నారు. కళాశాలల్లో అందుతున్న విద్య, శిక్షణ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉందా? విద్యార్థులకు అవసరమైన స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలు అందుతున్నాయా? అనే అంశాలపై నిరంతరం సమీక్ష, చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కొత్త సాంకేతికతల నేపథ్యంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ భవిష్యత్తుకు సిద్ధం కావాలని సూచించారు.యువత తమ ఆసక్తి, సామర్థ్యాలను గుర్తించి, అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుని అందుబాటులోకి వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ శ్రీభరత్ పిలుపునిచ్చారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గంలో రూ.3 కోట్ల అభివృద్ధి పనులు

**●పరిటాలవారిపాలెం, ఉప్పలపాడు, జరుగులవారిపాలెం, నాగభైరవునిపాలెంలో అభివృద్ధి కార్యక్రమాలు**

**●సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత : కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని**



గుంటూరు (చైతన్యరథం): గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను కూడా సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. పెదనందిపాడు మండలంలోని పరిటాలవారిపాలెం, ఉప్పలపాడు, జరుగులవారిపాలెం, నాగభైరవునిపాలెం గ్రామాల్లో డా. పెమ్మసాని చంద్రశేఖర్ పర్యటించి, వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో గురువారం పాల్గొన్నారు. నాలుగు గ్రామాల్లో సుమారు రూ.3 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు పలు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... పరిటాలవారిపాలెం గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించి, ప్రధాన డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఉప్పలపాడు గ్రామంలో ఆర్అండ్‌బీ రోడ్డును ప్రారంభించామని చెప్పారు. జరుగులవారిపాలెం గ్రామంలో గ్రామ చెరువు, సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని, నాగభైరవునిపాలెంలో రోడ్‌షోలో పాల్గొని నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించడంతో పాటు బహిరంగ సభలో పాల్గొన్నామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎన్నో ఏళ్లుగా కోరుతున్న సీసీ రోడ్లు, డ్రైన్లు, పంచాయతీ భవనాలు, చెరువుల అభివృద్ధి వంటి మౌలిక వసతుల పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత రెండేళ్లుగా ప్రతి రెండు మూడు వారాలకు ఒకసారి గ్రామాల్లో రూ.3 - 4 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. మూడు ప్రధాన గ్రామాల్లో ఒక్కో గ్రామానికి సుమారు రూ.50 లక్షల చొప్పున చెరువులను ఆధునీకరించి కమ్యూనిటీ ప్రదేశాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. పిల్లలు, పెద్దలు అందరూ వినియోగించుకునేలా ఈ ప్రాంతాలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 30 - 40 ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న గుంటూరు ఛానల్ భూసేకరణలో దాదాపు 90 శాతం పూర్తయిందని, పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలో సుమారు రూ.100 కోట్లతో ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.

# ముస్లిం విద్యార్థుల భవితకు భరోసానిస్తాం : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): ముస్లిం మైనారిటీ ముస్లిం మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే తమ లక్ష్యమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీని గురువారం స్థానిక ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, మైనారిటీ అధికారులతో కలిసి అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ సందర్శించారు. తొలుత యూనివర్సిటీలోని విద్యార్థులు, లెక్చరర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యూనివర్సిటీలో మైనారిటీ రిజర్వేషన్లు పక్కాగా అమలు చేస్తున్నారా ? మైనారిటీస్ పథకాలు అందుతున్నాయా ? అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారా ? ఏవైనా సమస్యలు ఉన్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ముస్లిం మైనారిటీ విద్యార్థులకు తాము అండగా నిలుస్తామని, ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముస్లిం విద్యార్థుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ కమ్యూనికేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ , రిజిస్ట్రార్ లను కలిశారు. మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలు సక్రమంగా వచ్చేలా చూడాలని కోరారు. బీసీ-ఈ రిజర్వేషన్లు పక్కాగా అమలు కావాలన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గార్లదిన్నె గ్రామంలోని ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలను అసెంబ్లీ మైనారిటీ కమిటీ ఛైర్మన్ నసీర్ సందర్శించారు. అక్కడ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. హాస్టల్లో విద్యా బోధన, వసతి సదుపాయాలను పరిశీలించారు.

## ఈ నెలాఖరులో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్!




అమరావతి (చైతన్యరథం): ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈ నెలాఖరులో లేదా అక్టోబర్ ప్రారంభంలో తొలి నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. రాష్ట్రంలోని కొన్ని పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 22న విడుదల చేయనున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మొదటి విడతలో పురపాలక (మున్సిపల్) ఎన్నికలు నిర్వహించి, ఆ తర్వాత గ్రామీణ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలను చేపట్టాలని కసరత్తు చేస్తోంది.

**ఒకేసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు**

స్థానిక ఎన్నికలకు ఏర్పాట్లు వేగం పుంజుకున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించనున్నట్లు విశాఖ జడ్పీ సీఈవో పి. నారాయణమూర్తి తెలిపారు. 652 ఎంపీటీసీ స్థానాల పరిధిలో 2,342 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ సీఈవో రాజకుమార్, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రూ.48 లక్షలతో సీసీ రోడ్డు పునరుద్ధరణకు శంకుస్థాపన

**●పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక 34వ డివిజన్ శేషయ్యమెట్టలోని న్యూ కోర్టు కాంప్లెక్స్ నుంచి ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వరకు రూ.48 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. నగరంలోని వివిధ డివిజన్లలో స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఇటీవల నగరంలో కూడా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశామన్నారు. ఇటీవల 34వ డివిజన్‌లోనే వాసవి శ్రీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలోని నల్లా ఛానెల్ పంప్‌హౌస్ నుంచి పుష్కర ఘాట్ వరకు రూ.2 కోట్లతో పైపులైన్ ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. ఈ పనుల ద్వారా మురుగునీరు గోదావరిలో కలిసే పరిస్థితిని నివారించి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 34వ డివిజన్‌లో చేపడుతున్న రూ.48 లక్షల సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తయితే న్యూ కోర్టు కాంప్లెక్స్, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వైపు రాకపోకలు సాగించే ప్రజలకు రహదారి సౌకర్యం మెరుగుపడనుందన్నారు. స్థానిక ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి



ద్వారకాతిరుమల (చైతన్యరథం): విశ్వకర్మ భగవానుడి జయంతి సందర్భంగా ద్వారకాతిరుమలలోని ఆళ్వార్ సదనంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి, విశ్వకర్మ సమాజ సభ్యులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం విశ్వకర్మ సమాజ ప్రతినిధులు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుని దుశ్శాలువతో సత్కరించి, తమ చేతులతో ప్రత్యేకంగా తయారుచేసిన రాధాకృష్ణుల విగ్రహాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సమాజ ప్రతినిధులు, నాయకులు, సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని దివ్య ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**●టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్**



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం బీచ్‌లో మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన 63 అడుగుల మహాగణపతి భారీ విగ్రహానికి మంత్రి కొల్లు రవీంద్రతో పాటుగా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, స్వామివారికి మహా మంగళహారతి ఇచ్చి, ఆరు అడుగుల అగర్బత్తి వెలిగించి, రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వై.వీ.బీ రాజేంద్ర ప్రసాద్ కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మట్టితో చేసిన 63 అడుగుల మహాగణపతిని సాగర తీరంలో ప్రతిష్ట చేసి 11 రోజులపాటు గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరపటం శుభసూచకమని, ఆనందదాయకమని, మచిలీపట్నం నియోజకవర్గం కోసం రవీంద్ర అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. కష్టానికి తోడుగా దైవ సంకల్పం కూడా కావాలనే ఉద్దేశంతో ఈ మహోత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టారని, అలాగే కూటమి పాలనలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని రాజేంద్రప్రసాద్ అన్నారు.

కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ దేశంలోనే మన ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాలలో ముందుండే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని, పరిపాలనను సాగిస్తున్నారని, వైసీపీ చేసే దుష్ప్రచారాలు ప్రజల నమ్మవద్దని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దేశానికి వెలుగులు పంచుతున్న ధ్రువతార నరేంద్ర మోదీ: గద్దె అనురాధ

విజయవాడ (చైతన్యరథం): భారత దేశాని మూడు పర్యాయాలు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించి దేశానికి వెలుగులు పంచుతున్న ధ్రువతార ప్రధాని నరేంద్ర మోదీ అని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. గురువారం రాత్రి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ తన నివాసంలో దీపాలు వెలిగించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు, జాతులతో కూడిన భారతదేశాన్ని ఐక్యతా భావంతో ముందుకు నడిపిస్తున్న నాయకుడు నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. దేశ భద్రతను బలోపేతం చేస్తూ, అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల రంగాల్లో భారత్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. కరోనా వంటి విపత్కర సమయంలో దేశ ప్రజలకు అండగా నిలిచి, సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు నాయకత్వం వహించారని గద్దె అనురాధ పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను పెంచేలా జీ-20 వంటి కీలక అంతర్జాతీయ సమావేశాలకు భారత్ ఆతిథ్యం ఇవ్వడం దేశానికి గర్వకారణమన్నారు. 2024లో వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారని తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): ప్రభుత్వ జూనియర్ కళాశాలను కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సందర్శించి విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి.. భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతులు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని, సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు పాఠశాలలు, కళాశాలల్లో నిరంతరం పరిశీలనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపాటి శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, కాకర్ల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లాంఛనాలతో మాజీ మంత్రి ఆళ్ళ నానికి ముగిసిన అంత్యక్రియలు

**●పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖా మంత్రి కొలుసు పార్థసారధి**



ఏలూరు, సెప్టెంబరు 17: రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) పార్థీవదేహానికి గురువారం ఏలూరు శనివారపుపేటలో నాని ఇంటివద్ద అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు కార్యక్రమాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారధి దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రజలు సందర్శనార్థమై ఉంచిన ఆళ్ళ నాని పార్థీవదేహాన్నీ ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పురవీధుల్లో ప్రయాణిస్తూ, అంత్యక్రియలు జరిగే ప్రదేశానికి తీసుకువచ్చారు. అనంతరం పోలీసు గౌరవవందనం గన్ సెల్యూట్ సమర్పించి గౌరవ సూచకంగా గాల్లోకి తూపాకులను పేల్చి గౌరవ వందనం చేశారు. అనంతరం గౌరవ వందనంగా ప్రత్యేక గీతాన్ని ఆలపించారు. అంత్యక్రియలలో ఆళ్ళ నాని భార్య, ఇద్దరు కుమారులు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆళ్ల నాని మృతి జిల్లాకే కాదు, రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. శాసనసభ్యులుగా, శాసన మండల సభ్యులుగా, ఉప ముఖ్యమంత్రిగా ప్రజాసమస్యలు పరిష్కారానికి ఆయన విశేషంగా కృషిచేశారని అన్నారు. 2004 నుండి నాకు పరిచయం ఉందని, మంచి స్నేహభావ సంబంధాలు ఉండేవని అన్నారు. అసెంబ్లీలో తన శాఖకు సంబంధించిన అంశాలుపై ఎంతో పరిజ్ఞానంతో మాట్లాడే వ్యక్తిగా ఆళ్ల నాని కనిపించేవారని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎనలేనివి అన్నారు. రాష్ట్రంలో ప్రతి హాస్పిటల్లో కోవిడ్ వ్యాక్సిన్లు, ఆక్సిజను సిలిండర్లను తగినన్ని నిల్వలు పెడుతూ, కోవిడ్ ప్రత్యేక బెడ్లు, అందుకు అనుగుణంగా వైద్యులు, వైద్యసిబ్బంది అదనంగా నియమించి ఎంతోమందిని కోవిడ్ బారినుండి రక్షించగలిగారని అన్నారు. వివాదరహితుడిగా, మృదుస్వభావిగా అందరితో ఆప్యాయంగా మెలిగే నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరం అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ?ఆళ్ల నాని కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏపీ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణీశివప్రసాదు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఘంటా ప్రసాదు, మాజీ మంత్రి మారడాని రంగారావు, మాజీ ఏపీ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, పలువురు అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలు నాయకులు, కుటుంబ సభ్యులు మరియు బంధు, మిత్రులు వీడ్కోలు పలికారు.

## పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

**●నియోజకవర్గంలో ఇళ్లు లేని పేదలు ఉండకూడదన్న కృతనిశ్చయంతో పనిచేస్తున్నాం**

**●పట్టణంలోని పేదలకోసం 5,520 టిడ్కో ఇళ్లు నిర్మించాం**

**●గతంలో 4,510 ఇళ్లు లబ్ధిదారులకు అందచేశాం.. వచ్చే నెలలో 1008 ఇళ్లు కేటాయిస్తాం**

**●182 నిరాశ్రయ పేద కుటుంబాలకు గృహ మంజూరు పత్రాలు అందచేసిన ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): అన్ని అర్హతలుండి.. ఇళ్లు లేని పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గంలో ఇళ్లు లేని పేదలు ఉండకూడదన్న కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నామని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణానికి అర్హులైన 182 పేద కుటుంబాలకు గృహ మంజూరు ధృవీకరణ పత్రాలు అందచేశారు. చిలకలూరిపేట పట్టణం, నాదెండ్ల, యడ్లపాడు మండలాలకు చెందిన 92 ఓబీసీ కుటుంబాలు, 47 ఎస్సీ కుటుంబాలు, 22 ఎస్టీ కుటుంబాలు, 21 ఇతర కుటుంబాల పేదలకు పత్రాలు పంపిణీ చేసిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

**కూటమి ప్రభుత్వం, రాజకీయాలు.. పార్టీలకు అతీతంగా పేదలకు మేలు చేస్తోంది**

నియోజకవర్గంలో అర్హత కలిగి, ఇళ్లు లేని పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని, సొంత స్థలముండి ఇళ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం ఇంటి నిర్మాణ ధృవీకరణ పత్రాలు మంజూరు చేసిందని ప్రత్తిపాటి చెప్పారు. గతంలో 202 మందికి నేడు 182 మందికి గృహ మంజూరు పత్రాలు అందచేశామన్నారు. ఇళ్లు నిర్మించుకునే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.2.50 లక్షల సాయం అందిస్తున్నాయని, ఈ సాయాన్ని పెంచాలని లబ్ధిదారులు కోరుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఇళ్లు పొందిన వారు బ్యాంకుల ఆర్థిక సాయంతో తమ సొంతింటి కలను నిజం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్థిక సాయం పెంపు అంశాన్ని కూటమి ప్రభుత్వం పరిశీలిస్తోందన్న ప్రత్తిపాటి.. ఇళ్ల లబ్ధిదారులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆలోచన చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణ నిబంధనల్ని పేదలకు అనుగుణంగా సరళతరం చేసిందన్నారు. గత పాలకులు ఇళ్ల మంజూరులోకూడా పార్టీలు, కులాలు చూశారన్న ప్రత్తిపాటి.. తమ ప్రభుత్వం మాత్రం రాజకీయాలకు అతీతంగా అర్హులకు మేలు కలిగేలా న్యాయం చేస్తోందన్నారు.

**వచ్చే నెలలో 1008 ఇళ్లు మంజూరు చేస్తున్నాం..**

పట్టణంలో నివాసముంటోన్న ఇళ్లు లేని పేదలకోసం 5,520 టిడ్కోఇళ్లను నిర్మించామని ప్రత్తిపాటి చెప్పారు. వాటిలో 4,510 ఇళ్లను గతంలోనే లబ్ధిదారులకు కేటాయించామని, వచ్చే నెలలో 1008 ఇళ్లను అప్పగించబోతున్నామని ఆయన తెలిపారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం భారీ ఎత్తున ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, జగన్ అధికారంలోకి వచ్చాక అవన్నీ నిరుపయోగంగా మారిపోయాయని ప్రత్తిపాటి చెప్పారు.

## కోడూరు గ్రామంలో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం

**●రూ.36 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మాణం పూర్తి**

**●గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు**

**●మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



జి.కొండూరు (చైతన్యరథం): మండలం కోడూరు గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం నూతన భవనం గురువారం ప్రారంభమైంది. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షలతో నిర్మించిన ఈ భవనాన్ని మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు కూడా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. కోడూరు గ్రామంలో రూ.36 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్ర భవనం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, ఆరోగ్య అవగాహన, అవసరమైన వైద్య సేవలు మరింత సులభంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. మైలవరం నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు గారు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీహెచ్‌సీ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి: ఎమ్మెల్యే యార్లగడ్డ

**●గన్నవరం సీహెచ్‌సీలో 'సేవా సంకల్ప అభియాన్' మెడికల్ క్యాంప్ కార్యక్రమం**



గన్నవరం (చైతన్యరథం): పేదరికం లేని సమాజ నిర్మాణం, అవినీతి రహిత పారదర్శక పాలన అందించడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో నిర్వహించిన 'సేవా సంకల్ప అభియాన్' మెడికల్ క్యాంప్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మంత్రి సత్య కుమార్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... సీఎం, ప్రధానిగా ప్రజాస్వామ్య వ్యవస్థలో 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఉచిత ఆరోగ్య, రక్తదాన, అన్నదాన శిబిరాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు సన్మానాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'సేవా సేతు' ద్వారా పథకాలపై అవగాహన కలిగిస్తున్నామని, అక్టోబర్ 7న గ్రామాల నుంచి జిల్లాల వరకు 'సేవా జ్యోతి' పేరుతో వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేయించనున్నట్లు వెల్లడించారు. కేంద్రం సహకారంతో విజయవాడ ఫ్లైఓవర్లు, ఎక్స్‌ప్రెస్ హైవేలు, భోగాపురం విమానాశ్రయం, అమరావతి ఎయిమ్స్, పోలవరం ప్రాజెక్టుల పనులు వేగవంతమవుతున్నాయని చెప్పారు. రాబోయే డిసెంబరు లేదా జనవరి నుంచి 'సంజీవని' పథకం అందుబాటులోకి వస్తుందని ప్రకటించారు.

**ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ...** గన్నవరం నియోజకవర్గంలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గతంలో 'ఇండియానే ఇందిర, ఇందిరానే ఇండియా' అనే పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం 'నమో' అంటే నరేంద్ర మోదీ అనే పేరు ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి గుర్తింపుగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజాస్వామ్యబద్ధంగా 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## పేద ప్రజలకు అండ ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్

**●నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు**



గన్నవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాయని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుగారి సూచనల మేరకు బాపులపాడు మండలం, రంగన్నగూడెంలోని సచివాలయంలో ఈరోజు ఉదయం రంగన్నగూడెం ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, సచివాలయం సిబ్బందితో కలిసి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లకు నూతన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేద ప్రజలకు ఎన్.టి.ఆర్. భరోసా క్రింద ఇప్పటివరకు 68,598 కోట్లు ఖర్చు చేసిందని, ప్రతి నెల కృష్ణాజిల్లాలో 2.29 లక్షల మందికి 100 కోట్లు, బాపులపాడు మండలంలో 11,287 మందికి 4.87 కోట్లు, రంగన్నగూడెంలో 450 మందికి 20 లక్షల రూపాయలు అందజేస్తోందని తెలిపారు. రంగన్నగూడెంలో ఇప్పటివరకు 90మంది నూతన పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్నారని, రేపటితో గడువు ముగుస్తున్నందున గ్రామాలలో అర్హులైన పేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని దరఖాస్తులను సచివాలయాల్లో అందజేయాలని సూచించారు.

## నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సమీక్ష

బాపట్ల (చైతన్యరథం): బాపట్ల నుండి పాండురంగాపురం వరకు 15 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా అభివృద్ధి చేస్తున్న రోడ్డు పనులను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గురువారం పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఆర్ అండ్ బీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖల అధికారులతో కలిసి రోడ్డు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, నిర్దేశిత కాలపరిమితిలోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి ప్రభుత్వం విజయవంతంగా ప్రజాదరణతో దూసుకుపోతోందని, సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేసిందని చెప్పారు. పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి



అవకాశాలు కల్పనలో ప్రభుత్వం విశేష ఫలితాలు సాధించిందన్నారు. నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని తెలిపారు.

## 70 మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటీలు పంపిణీ

నరసరావుపేట (చైతన్యరథం): పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం నందు దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల స్కూటీలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, జాయింట్ కలెక్టర్ సంజన సింహా, రాష్ట్ర చైర్మన్ గడుపాటి నారాయణస్వామి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. నరసరావుపేట పట్టణం నందు జిల్లాకు చెందిన 70 మంది దివ్యాంగుల లబ్ధిదారులకు ఉచితంగా మూడు చక్రాల స్కూటీ వాహనాలను పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్రంలో వారికి ఫ్రీ బస్సు సర్వీసులు తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో దివ్యాంగులు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా పెన్షన్లు మంజూరుతో పాటు దివ్యాంగ శక్తి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణమ్మకు ఘనంగా జలహారతి

## ఉగ్రనరసింహా రెడ్డి, ఎరిక్షన్ బాబు శాంతి పూజలు

యర్రగొండపాలెం (చైతన్యరథం): దోర్నాల మండలం గంటవానిపల్లి గ్రామ సమీపంలోని వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ వద్ద కనిగిరి శాసనసభ్యుడు, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. ప్రత్యేక శాంతి పూజలు, శాంతి హోమం నిర్వహించారు. వెలిగొండ జలాలతో యర్రగొండపాలెం నియోజకవర్గం సస్యశ్యామలం కావాలని, ప్రతి పొలంలో పచ్చదనం పరుచుకోవాలని రైతుల జీవితాల్లో సంతోషం నిండాలని ఆకాంక్షిస్తూ కృష్ణమ్మకు భక్తిశ్రద్ధలతో జలహారతి సమర్పించారు. అదేవిధంగా ప్రాజెక్ట్ వద్ద ఎటువంటి అపశృతి చోటుచేసుకోకుండా, నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ 9 పోటేళ్లను సమర్పించి ప్రత్యేక శాంతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు




మార్కాపురం (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని సాధన జూనియర్ కాలేజీలో "మార్కాపురం జిల్లా అభివృద్ధి కోసం విద్యార్థులతో ముఖాముఖి" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థిని శాసనసభ్యుడితో పండిన పంటలను నిల్వ చేయడానికి ఎటువంటి సదుపాయాలు కల్పిస్తారు అని ప్రశ్నించారు. శాసనసభ్యుడు మాట్లాడుతూ ఇప్పటికే మార్కాపురం జిల్లాను అర్టికల్చర్ హబ్ గా ప్రకటించామని దీనితో చాలా ఉపయోగాలు ఉన్నాయని చెప్పారు. ముందుగా అన్ని గ్రామాల్లో పొలాల్లో తారు రోడ్డు సౌకర్యం ఏర్పాటు అవుతుందని తద్వారా రైతులు తమ ఉత్పత్తులను తరలించడానికి సులువుతుందని అన్నారు. పండ్ల మొక్కలను ప్రభుత్వం సప్లై చేస్తుందని దీని ద్వారా రైతులకు వ్యయ ప్రయాసలు తగ్గుతాయని అన్నారు. హోల్ టికెట్ హార్టికల్చర్ హబ్ లో భాగంగా ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్‌లు వస్తాయని తద్వారా రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసుకోవచ్చునని అన్నారు. హార్టికల్చర్ హబ్ ద్వారా ఈ ప్రాంతంలో జ్యూస్ ఫ్యాక్టరీలు వస్తాయని తద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఉపాధి కూడా లభిస్తుందని అన్నారు. మరొక విద్యార్థిని ఈ ప్రాంతంలో వైద్య సదుపాయాలు ఏ రకంగా మెరుగవుతాయని అడగగా.. శాసనసభ్యులు వారు మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో ప్రజలు వైద్య సదుపాయాలు లేక ఇబ్బంది పడుతుంటే 2014–19 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మార్కాపురం ఆసుపత్రిని జిల్లా హాస్పిటల్ గా అప్గ్రేడ్ చేసి తీసుకువచ్చానని గుర్తు చేశారు. మార్కాపురం మెడికల్ కాలేజీ హాస్పటల్ త్వరలోనే పూర్తిచేసి వచ్చే సంవత్సరంలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తానని ఈ ప్రాంతంలో ప్రజలు సుదీర్ఘ ప్రాంతాలకు వైద్య చికిత్సలు కోసం వెళ్లకుండా చేస్తానని అన్నారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే మార్కాపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక జిల్లా సాధించామని, ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఇప్పటికే నల్లమల సాగర్‌ను నీటితో నింపుతున్నామని, హార్టికల్చర్ హబ్‌గా ఈ ప్రాంతం రూపాంతరం చెందబోతుందని, తీవ్ర త్రాగునీటి సమస్య ఉన్న ఈ ప్రాంతంలో త్వరలో ఇంటింటికీ పైపులైన్ పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన జూనియర్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రజలకు ఉచిత సేవలు అభినందనీయం

## ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా ఎరిక్సన్ బాబు

యర్రగొండపాలెం (చైతన్యరథం): దోర్నాల మండలం కొర్రప్రోలుతలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఏలూరి లక్ష్మీదేవి ట్రస్ట్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్సన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి హాజరైన ప్రజలతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం టీడీపీ అధ్యక్షుడు షేక్ మాబు, ఏలూరి లక్ష్మీదేవి ట్రస్ట్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మార్కాపురం బీజేపీ జనరల్ సెక్రటరీ అశోక్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

## కావలిలో నిర్వహించిన టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్

కావలి (చైతన్యరథం): పట్టణంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సూచనలతో ఈ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆశీర్వాద దీపాలను వెలిగించి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశానికి మరింత సేవ చేయాలని మరియు దేశాన్ని మరింత ప్రగతిపథంలో నడిపించే శక్తిని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, దేశాభివృద్ధికి మరియు ప్రపంచ వేదికపై భారత్ కీర్తిని ప్రతిష్ఠించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లోనూ పురోగమిస్తోందని పేర్కొన్నారు. మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సమాజంలోని ప్రతి వర్గానికి మేలు చేకూరుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, 12వ వార్డ్ ఇంచార్జి దావులూరి దేవకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.






# నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి

## యువతకు చిత్తూరు ఎంపీ దగుమళ్ల ప్రసాదరావు పిలుపు

చిత్తూరు (చైతన్యరథం): యువత తమ నైపుణ్యాలను పెంచుకుని దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు చిత్తూరు పార్లమెంటు సభ్యుడు దగుమళ్ల ప్రసాదరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. చిత్తూరు జిల్లాలోని ప్రముఖ విద్యాసంస్థ వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గురువారం విద్యార్థుల భవిష్యత్తును కాంక్షిస్తూ 'యువత భవిష్యత్తుకు భరోసా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ విద్యాసంస్థలో జరిగిన యువత భవిష్యత్తుకు భరోసా' సదస్సుకు చిత్తూరు లోక్‌సభ సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై,.. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కీలక ప్రసంగం చేశారు. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, నేటి ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు సరికొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఎన్నో రకాల శిక్షణా కార్యక్రమాలను స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. చిత్తూరు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతోందని, ఎంఎస్ఎంఈల ద్వారా వేలాది మందికి కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని గుర్తుచేశారు.యువత తమకంటూ ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పట్టుదలతో శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేము విద్యాసంస్థల చైర్మన్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ నాయుడు, కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపీని కాలేజీ యాజమాన్యం శాలువా జ్ఞాపికతో ఘనంగా సత్కరించింది.

# ప్రధానిగా మోదీ ఆరోగ్యంగా పాలించాలి

## స్వచ్ఛత హి సేవలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్




కదిరి (చైతన్యరథం): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా కదిరి పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల సేవలో ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రధాని మోదీ "స్వచ్ఛ భారత్" స్ఫూర్తితో నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కదిరి పట్టణాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం కోసం అంకితభావంతో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను అభినందించారు. "పారిశుధ్య కార్మికులు మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ ఎంతో కష్టపడుతున్నారని వారి సేవలను మనమందరం గౌరవించాలని అన్నారు. పరిశుభ్రమైన కదిరి నిర్మాణం కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛ కదిరి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు. మన ఇల్లు, మన వీధి, మన వార్డు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. "స్వచ్ఛత ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు.

స్వచ్ఛ కదిరి కోసం ప్రజలు, అధికారులు, పారిశుధ్య కార్మికులు సమన్వయంతో పనిచేయాలి" అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్, స్వచ్ఛ్ ఆంధ్ర కమిషన్ డైరెక్టర్ ప్రవీణ్ భాను, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ జీవన ప్రస్థానం స్ఫూర్తిదాయకం

## జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు శుభాకాంక్షలు

అనంతపురం (చైతన్యరథం): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ సూచన మేరకు అనంతపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తన నివాసంలో దీపాలు వెలిగించి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ.. సాధారణ కుటుంబంలో జన్మించి దేశ ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన నరేంద్ర మోదీ జీవన ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. 1950 సెప్టెంబర్ 17న గుజరాత్‌లోని వద్నగర్‌లో జన్మించిన నరేంద్ర మోదీ చిన్ననాటి నుంచే కష్టపడి పనిచేయడం, ప్రజా సేవ పట్ల నిబద్ధతను అలవర్చుకున్నారని తెలిపారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి బాధ్యతలు స్వీకరించడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ముఖ్యమైన ఘట్టమని పూల నాగరాజు పేర్కొన్నారు. 2024 జూన్ 9న ఆయన మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దేశ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, మౌలిక వసతుల బలోపేతం, సాంకేతికత వినియోగం, ప్రజా సంక్షేమం వంటి అంశాలపై కేంద్ర



ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశ ప్రగతిలో కీలకంగా నిలుస్తున్నాయని పూల నాగరాజు అన్నారు. అలాగే ప్రపంచ వేదికపై భారతదేశానికి మరింత గుర్తింపు తీసుకురావడానికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు, సుదీర్ఘ ప్రజాసేవా జీవితం కలగాలని, దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పూల నాగరాజు ఆకాంక్షించారు.

# విద్యాప్రమాణాలు మరింత మెరుగుపడాలి

## అధికారులకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పిలుపు



శింగనమల (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన మండల విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు అందుతున్నాయా లేదా అనే అంశాలపై అధికారులతో సమీక్షించారు. విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్న అధునాతనమైన మార్పులు, సంస్కరణలకు అనుగుణంగా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మరియు నిర్ణీత ప్రమాణాల ప్రకారం మధ్యాహ్న భోజనం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి ఆదేశించారు. నియోజకవర్గంలోని పాఠశాలల్లో తాగునీటి సమస్యలు ఎక్కడా లేకుండా చూడాలని, ఎక్కడైనా నీటి సమస్య ఉంటే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో ఏవైనా మైనర్ రిపేర్లు అవసరమైనట్లయితే వాటిని ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని, కాంపౌండ్ వాల్స్ అవసరమైన పాఠశాలలను గుర్తించి ఎస్టిమేషన్లు సిద్ధం చేసి పంపాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.

## నిరంతర కృషీవలుడు ప్రధాని మోదీ : అంకెం ఇందిరా ప్రియదర్శిని

మైలవరం (చైతన్యరథం): దేశ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మైలవరంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో రాష్ట్ర ఐటిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అంకెం ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ... దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, మహిళా నేతలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అజేయ ప్రధాని నరేంద్ర మోదీ : ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు (చైతన్యరథం): దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న దూరదృష్టి గల నాయకుడు, కోట్లాది భారతీయులకు స్ఫూర్తినిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు జన్మదిన తెలియజేసారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పార్టీ నాయకులతో కలిసి కొవ్వుతుల్లు వెలిగించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ నరేంద్రమోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై తన ప్రత్యేక గుర్తింపును చాటుకుంటోందన్నారు. 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే స్ఫూర్తితో దేశంలోని ప్రతి వర్గం అభివృద్ధి కోసం మోదీ చేస్తున్న కృషి అభినందనీయం అన్ని తెలియజేసారు, మీకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, విజయాలతో నిండిన సంపూర్ణ జీవితం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రపంచంలో మరింత ఉన్నత స్థానానికి చేర్చాలని ఆకాంక్షిస్తున్నానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి నారాయణ రాక... పాఠశాలల అభివృద్ధికి ఏరువాక!

నెల్లూరు (చైతన్యరథం): మంత్రి నారాయణ అడుగు పెడితే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న నమ్మకం విద్యార్థుల్లో వ్యక్తమైంది. అడిగిన వెంటనే అక్కడికక్కడే పరిష్కరించటంతో వాళ్ల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. నెల్లూరు సిటీ స్టోన్‌హౌస్‌పేటలోని కేవీసీ కళాశాలలో నిర్వహించిన యువత భవితకు భరోసా కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొని విద్యార్థులతో రెండు గంటల పాటు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి కళాశాలలోని సమస్యలు, మౌలిక వసతులపై మంత్రి నేరుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కోరిన పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపడంతో పాటు, అవసరమైన మరిన్ని సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



# ఆనంద క్షణాల నుంచి అనంతలోకాలకు...

## మెల్‌బోర్న్‌లో ఘోర రోడ్డు ప్రమాదం... కళ్లెదుటే భార్య, కోడలు దుర్మరణం

## వీడీసీఏ మాజీ జాయింట్ సెక్రటరీ ప్రసాద్‌కు తీరని శోకం



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం విశాఖపట్నానికి చెందిన ఒక కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. విశాఖపట్నం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ మాజీ జాయింట్ సెక్రటరీ జీటీ ప్రసాద్-రమాదేవి దంపతులు మనవళ్లను చూసేందుకు, కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు పర్యాటక వీసాపై ఆస్ట్రేలియా వెళ్లారు. అక్కడ వారు ప్రయాణిస్తున్న టయోటా కారును పాల్మర్స్ రోడ్డు వద్ద వేగంగా వచ్చిన పోర్షే వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో రమాదేవి (67), కోడలు నేహా బొమ్మాళి (33) ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. కారులో ఉన్న ప్రసాద్ మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. కళ్లెదుటే కుటుంబ సభ్యులను కోల్పోవడంతో ఆయన తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తీవ్రంగా గాయపడిన కారు డ్రైవర్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించారు.

విక్టోరియా పోలీసులు కేసు నమోదు చేసి పాల్మర్స్ రోడ్డును తాత్కాలికంగా మూసివేసి విచారణ వేగవంతం చేశారు. పోర్షే డ్రైవర్



పోలీసుల విచారణకు సహకరిస్తున్నారు. కాగా ప్రమాద వార్త తెలియగానే మెల్‌బోర్న్‌లోని తెలుగు ఎన్ఆర్ఐ సంఘాలు, స్థానిక కమ్యూనిటీ గ్రూపులు వెంటనే స్పందించాయి. మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు, బాధితుడికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తెలుగు ప్రతినిధులు ముందుకొచ్చారు.

ఒకేసారి జీవిత భాగస్వామిని, తల్లిని కోల్పోయి నేహా భర్త తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఇంకోవైపు నేహా దంపతుల మూడున్నరేళ్ల కుమారుడు హరవ్, ఏడాది కుమార్తె వివాన్వీ... తల్లి, నానమ్మ అనురాగానికి దూరమయ్యారు. నేహా బొమ్మాళి కుటుంబంలో ఎంతో చురుకైన వ్యక్తిగా ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు నృత్యం అంటే ఎంతో ఇష్టమని, ఆ కళపై ప్రత్యేకమైన ఆసక్తి ఉండేదని పేర్కొన్నారు. ఇటీవలే నేహా కుమార్తె వివాన్వి మొదటి పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. ఆ వేడుకలో నేహా నృత్యం చేస్తూ ఆనందంగా గడిపిన క్షణాలు ఇప్పుడు కుటుంబానికి కన్నీటి జ్ఞాపకాలుగా మిగిలాయి.

ఆస్ట్రేలియా నుంచి మృతదేహాలను భారత్‌కు తీసుకొచ్చి హిందూ సంప్రదాయం ప్రకారం విశాఖపట్నంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. అంతర్జాతీయ డెడ్‌బాడీ ట్రాన్స్‌పోర్ట్, ఎమర్జెన్సీ ప్రయాణ ఖర్చులు, కాన్సులేట్ పత్రాల ప్రక్రియ, తల్లిని కోల్పోయిన ఇద్దరు పసిపిల్లల పోషణ, భవిష్యత్తు అవసరాల కోసం ఆర్థిక భారం తీవ్రమవడంతో కుటుంబ సభ్యులు GoFundMe ద్వారా నిధుల సేకరణ చేపట్టారు.

సమాజం, బంధుమిత్రులు, ఆస్ట్రేలియా-భారత్ తెలుగు సంఘాల ప్రతినిధులు ఉదారంగా స్పందించి విరాళాలు, ప్రార్థనలు లేదా కాంపెయిన్ షేర్ చేయడం ద్వారా తమ కుటుంబానికి అండగా



నిలవాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. దాదాపు పది రోజుల ప్రక్రియ అనంతరం మృతదేహాలు విశాఖపట్నం చేరుకునే అవకాశం ఉందని వారు వెల్లడించారు.






# తానా మిడ్-అట్లాంటిక్ అడాప్ట్-ఎ-హైవే విజయవంతం

**పెన్సిల్వేనియా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం తెలుగు కమ్యూనిటీకే పరిమితం కాకుండా తాము నివసిస్తున్న అమెరికా ప్రజలకు కూడా ఉపయోగపడేలా సేవలందిస్తూ వస్తోంది. ఇందులో భాగంగా పెన్సిల్వేనియాలోని మెకానిక్స్ బర్గ్ ఉడ్స్ డ్రైవ్ వద్ద అడాప్ట్ హైవే కార్యక్రమాన్ని నిర్వహించింది. వరుసగా మూడో ఏడాది కూడా ఇలాంటి కార్యక్రమాన్ని తానా మిడ్ అట్లాంటిక్ విభాగం నిర్వహించడం విశేషం. దాదాపు 100 మందికిపైగా వలంటీర్లు పాల్గొని రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలవడంతో పాటు సహకారం అందించిన సతీష్ చంద్రు, రాజు గుండాల, శ్రీనివాస్ కోట, వెంకట్ ముప్ప, శ్రీనివాస్ అబ్బూరి, సాంబ నిమ్మగడ్డ, కృష్ణ పుట్లూరి, శ్రీనివాస్ కాకర్ల, రాజేష్ కందుల, రామారావు చెరుకుమల్లికి తానా మిడ్ అట్లాంటిక్











టీమ్ ధన్యవాదాలు తెలియజేసింది. శక్తిని, సమష్టి కృషిని, సమాజ సేవ పట్ల ఉన్న అంకితభావాన్ని చాటుకున్న మెకానిక్స్ బర్గ్ ఎఫ్‌టీసీ టీమ్‌లు 'ది జావేంజర్స్' (FTC Team #8486), వారి సిస్టర్ టీమ్ 'ఆర్కిటెక్స్' (FTC Team #25795)కి తానా నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ లావు, బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, తానా మిడ్-అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, తానా బెనిఫిట్స్ కో-ఆర్డినేటర్ వెంకట్ సింగు ఈ గొప్ప కార్యక్రమం కోసం 100 మందికి పైగా వాలంటీర్లను ఒకచోట చేర్చి, సమాజ సేవపట్ల అత్యుత్తమ అంకితభావం కనబరిచారు.

# ప్రతీ ఆశీర్వాదం నా సంకల్పానికి మరింత బలం



## తన జన్మదినం సందర్భంగా ప్రధాని మోదీ

దేశవ్యాప్తంగా అందుతున్న అభినందనలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. తన 76వ పుట్టినరోజు సందర్భంగా వెల్లువెత్తుతున్న శుభాకాంక్షలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ చేపట్టిన 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమంపై ఆయన మాట్లాడుతూ.. ప్రజల ప్రేమాభిమానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ప్రజల నుంచి అందుతున్న ఆశీర్వాదాలు దేశసేవ పట్ల తన సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు. మోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని గాయని స్నేహ శంకర్, కళాకారుడు అమన్ పంత్ రూపొందించిన 'ఆశీర్వాద్ కా దియా' ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. మోదీ జన్మ దినంతో పాటు ఆయన 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని గుర్తుచేస్తూ ఈ పాటను అంకితం చేశారు. దీనిపై స్పందించిన ప్రధాని.. తనకు లభిస్తున్న ప్రజల ఆశీర్వాదాలు దేశానికి సేవ చేయాలన్న తన నిబద్ధతను మరింత పెంచుతాయని పేర్కొన్నారు. మోదీ బర్త్డే సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజలు 'ఆశీర్వాద్ కా దియా(ఆశీర్వాద దీపం)' కార్యక్రమం చేపట్టాలని బీజేపీ పిలుపునిచ్చింది. సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్య ఇళ్లలో దీపాలు వెలిగించి మోదీ ఆయురారోగ్యాలు, విజయాన్ని ఆకాంక్షించాలని పార్టీ జాతీయధ్యక్షుడు నితిన్ నబీన్ విజ్ఞప్తి చేశారు. తానూ ఆశీర్వాద దీపం వెలిగిస్తానన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవే దేశసేవ అన్న సూత్రంతో మోదీ పనిచేస్తున్నారని నితిన్ నబీన్ పేర్కొన్నారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూనే కొత్త విధానాలు, కార్యక్రమాలు, పథకాలను తీసుకొచ్చారన్నారు. ఇక మోదీ పుట్టినరోజు సందర్భంగా 'సేవా సంకల్ప్ అభియాన్' పేరుతో నెల రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా బీజేపీ చేపట్టింది. అక్టోబరు 17 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. రక్తదాన శిబిరాలు, పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రదర్శనలు, సదస్సులు, ప్రజా సంబంధ కార్యక్రమాలు వంటివి ఇందులో భాగం కానున్నాయి.



# 'గ్లోబల్ పవర్'గా భారతదేశం

## ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని శుభాకాంక్షలు

భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మోదీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం ద్వారా ఇరుదేశాల నాయకుల ఫొటోలను పంచుకుంటూ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ బలమైన నాయకత్వంలో భారతదేశం 'వరల్డ్ పవర్'గా రూపాంతరం చెందిందని నెతన్యాహు కొనియాడారు. భారత్-ఇజ్రాయెల్ రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఇదివరకూ ఎన్నడూ లేని విధంగా బలమైన, అపూర్వమైన భాగస్వామ్యం ఏర్పడిందని చెప్పారు. ఇరు దేశాల మధ్య మైత్రి గతంలో కంటే ఇప్పుడు చాలా బలంగా ఉందని, భవిష్యత్తులో ఈ భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ఆరోగ్యవంతమైన, సుదీర్ఘమైన నాయకత్వ జీవితం లభించాలని ఇజ్రాయెల్ ప్రధాని ఆకాంక్షించారు.

# ప్రధాని అభ్యర్థిత్వంపై తమిళనాట మళ్లీ రచ్చ

## మొదటి స్థానంలో మోదీ, రేసులో రాహుల్ కన్నా ముందున్న సీఎం విజయ్



లోక్‌సభ 2029 ఎన్నికల ప్రధాని అభ్యర్థిత్వంపై తమిళనాట మళ్లీ రచ్చ మొదలైంది. తమిళనాడు కాంగ్రెస్ నేతలు ఈ అంశంపై పరస్పర విరుద్ధ ప్రకటనలు చేయడం, దీనిపై సోషల్ మీడియాలో కామెంట్ల వరకూ విషయం చేరడంతో మరోసారి ఈ అంశం కలకలం రేపింది. తాజాగా తమిళనాడు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కే సెల్వపెరుంథగై ప్రధాని అభ్యర్థిత్వం మీద కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ మిత్రపక్షాలన్నీ రాహుల్ గాంధీని 2029 ప్రధాని అభ్యర్థిగా స్పష్టంగా ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ నాయకత్వాన్ని అంగీకరించని పార్టీలతో పొత్తు కొనసాగించడంలో అర్థం లేదన్నారు. సెల్వపెరుంథగై వ్యాఖ్యలపై సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ చక్రవర్తి తీవ్రంగా స్పందించారు. సెల్వపెరుంథగైకు కూటమి గురించి మాట్లాడే అధికారిక హోదా లేదని ఎద్దేవా చేశారు. టీవీకేతో తమ సంబంధాలు బలంగా ఉన్నాయని, ఎలాంటి గందరగోళం లేదని చెప్పారు. మొదట ఈ వివాదానికి'ఇండియా టుడే - సీఓటర్' నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' జాతీయ సర్వే ప్రధాన కారణమైంది. ఈ సర్వేలో 2029 ప్రధాని అభ్యర్థిగా నరేంద్ర మోదీ అగ్రస్థానంలో నిలవగా, రాహుల్ గాంధీ 27శాతం మద్దతుతో రెండో స్థానంలో నిలిచారు. ఆశ్చర్యకరంగా తమిళనాడు సీఎం విజయ్‌కు జాతీయ స్థాయిలో 9.2శాతం మద్దతు లభించి ఆయన మూడో స్థానంలో నిలిచారు. సర్వేలో విజయ్‌కి లభించిన పాపులారిటీని చూసి టీవీకే పార్టీ శ్రేణులు, అభిమానులు సోషల్ మీడియాలో క్యాంపెయిన్‌ను విపరీతంగా ట్రెండ్ చేయడం మొదలుపెట్టారు. దీంతో తమిళనాడు కాంగ్రెస్ నేతలు ఈ అంశం మీద స్పందిస్తూ తమ అభిప్రాయాల్ని బయటపెడుతుండటం తమిళనాడులో అధికార కూటమి మధ్య రాజకీయ రచ్చకు కారణమౌతోంది.

## మరో ఐదేళ్ల పాటు

# టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా చంద్రశేఖరన్



టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఎన్. చంద్రశేఖరన్ (63) పదవీకాలాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగిస్తూ బోర్డు ఆమోదం తెలిపింది. ఇవాళ (గురువారం) ముంబైలోని బాంబే హౌస్‌లో జరిగిన టాటా సన్స్ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది ఆగస్టు 12న చంద్రశేఖరన్ తన ప్రస్తుత పదవీకాలం పూర్తి కాగానే మూడోసారి చైర్మన్‌గా కొనసాగే ఉద్దేశం లేదని ప్రకటించారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు, మారిన పరిస్థితుల దృష్ట్యా నామినేషన్ అండ్ రెమ్యూనరేషన్ కమిటీ ఆయనను మళ్లీ బాధ్యతలు స్వీకరించాల్సిందిగా కోరింది. నోయెల్ టాటా వ్యతిరేకత: టాటా ట్రస్ట్ ఛైర్మన్, టాటా సన్స్ బోర్డు డైరెక్టర్ నోయెల్ టాటా మాత్రమే ఈ పునర్నియామక తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. టాటా సన్స్ కంపెనీని స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ చేయడాన్ని నోయెల్ టాటా మొదటి నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు, టాటా సన్స్‌లో దాదాపు 18శాతం వాటా కలిగిన షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ కంపెనీ లిస్టింగ్‌కు అనుకూలంగా ఉంది. 2017 నుంచి టాటా సన్స్ చైర్మన్‌గా సేవలందిస్తున్న చంద్రశేఖరన్ నాయకత్వంలో గ్రూప్ మరింత విస్తరించడంతో, బోర్డు మెజారిటీ సభ్యులు ఆయన వైపే మొగ్గు చూపారు.




# 'సెమీకాన్ ఇండియా-2026'కు ప్రధాని మోదీ శ్రీకారం

## మొహాలీ సీడీఐఎల్ సెమీకండక్టర్ ఏటీఎంపీ ప్లాంట్, పల్సానా సుచి సెమీకాన్ ఓశాట్ ప్లాంట్‌లో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం

దేశీయ సెమీకండక్టర్ తయారీకి మరింత ఊతమిచ్చేలా కీలక ముందడుగు వేసింది భారత్. సెమీకాన్ ఇండియా-2026 సదస్సులో భాగంగా.. పంజాబ్‌లోని మొహాలీ సీడీఐఎల్ సెమీకండక్టర్ ఏటీఎంపీ ప్లాంట్, గుజరాత్‌లోని పల్సానా సుచీ సెమీకాన్ ఓశాట్ ప్లాంట్‌లో వాణిజ్య ఉత్పత్తిని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఏజెంటిక్ ఏఐ, టోకెనైజేషన్, క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సమ్మిళిత ఆర్థిక సేవలపై చర్చలు జరిగాయన్నారు. దేశంలో సుమారు 3వేల కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లోనూ భారత్ 7.8 శాతం త్రైమాసిక వృద్ధిరేటును సాధించిందని పేర్కొన్నారు. 'సిలికాన్ టు సిస్టమ్స్: బిల్డింగ్ ద ఎకోసిస్టమ్' అనే థీమ్‌తో సెమీకాన్ ఇండియా-2026 కార్యక్రమాన్ని భారత్ చేపట్టింది. సెమీకండక్టర్ రంగానికి చెందిన అంతర్జాతీయ, భారతీయ కంపెనీలు, విధాన నిర్ణేతలు, పెట్టుబడిదారులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, విద్యా సంస్థలు, విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. సెమీకండక్టర్ తయారీలో అవసరమైన ముడి పదార్థాలు, పరికరాలు, చిప్ డిజైన్, ఫ్యాబ్రికేషన్, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, ఎలక్ట్రానిక్స్, సిస్టమ్స్ వరకు మొత్తం ప్రక్రియనంతా ఒకే వేదికపై ప్రదర్శిస్తున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సు, ప్రదర్శనలో 600కుపైగా కంపెనీలు పాల్గొంటున్నాయి. సుమారు 50 వేల మంది సందర్శకులు హాజరవుతున్న ఈ కార్యక్రమంలో.. 52 దేశాలకు చెందిన ప్రతినిధులు, 400కుపైగా ఎగ్జిక్యూటివ్‌లు, 150 మందికి పైగా వక్తలున్నారు. సెమీకండక్టర్ రంగంలోని మొత్తం వాల్యూ చైన్‌ను ప్రజలకు పరిచయం చేసేందుకు 'శాండ్ టూ సిలికాన్ టూ సిస్టమ్స్' పేరిట స్పెషల్ ఎక్స్పీరియన్స్ షోను ఏర్పాటుచేశారు. ఇసుక నుంచి సిలికాన్ తయారీ, అక్కడి నుంచి చిప్, చివరకు ఎలక్ట్రానిక్ వ్యవస్థగా మారే ప్రక్రియను ఇందులో చూపిస్తున్నారు. ఇందుకోసం జపాన్, దక్షిణ కొరియా, మలేసియా, నెదర్లాండ్స్, సింగపూర్, స్వీడన్ దేశాలకు చెందిన 6 ప్రత్యేక పెవిలియన్లను ఏర్పాటుచేశారు. 12 రాష్ట్రాల బూత్‌లతో పాటు స్టార్టప్ పెవిలియన్, ఇన్నోవేషన్ షోకేస్, విద్యార్థుల హ్యాకథాన్, నైపుణ్యాభివృద్ధి పెవిలియన్‌నూ ఏర్పాటుచేశారు. చిప్ల తయారీ నుంచి వాటి ప్యాకేజింగ్, ఎలక్ట్రానిక్ పరికరాల రూపకల్పన వరకు సెమీకండక్టర్ తయారీలో దేశీయ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇవి కీలకపాత్ర పోషించనున్నాయి. దేశంలో సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, సాంకేతిక భాగస్వామ్యాలు, మానవ వనరుల అభివృద్ధికి ఈ సదస్సు వేదికగా నిలుస్తోంది.

# రష్యా చమురు కొంటే ముప్పే!

- **భారత్‌పై 100% సుంకాలకు అమెరికా రెడీ..**
- **ట్రంప్ సంతకమే తరువాయి**



అమెరికా నుంచి భారత్‌కు భారీ ఆర్థిక ముప్పు పొంచి ఉందనే సంకేతాలు వెలువడుతున్నాయి. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత, చైనా వంటి దేశాలపై ఏకంగా 100 శాతం వరకు అదనపు సుంకాలు విధించే అత్యవసర అధికారాలను అధ్యక్షుడికి కల్పించే ప్రత్యేక బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. సభలో 262–159 ఓట్ల మెజారిటీతో ఈ బిల్లు నెగ్గింది. గత ఆగస్టులోనే సెనెట్ దీనికి ఆమోదం తెలపగా, ఇప్పుడు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడమే మిగిలి ఉంది.

బిల్లులోని ముఖ్యాంశాలు: ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించేలా రష్యాపై తీవ్ర ఆర్థిక ఒత్తిడి పెంచడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యం. గతంలో ట్రంప్ దీనిని ఆర్థిక "బాంబర్ బస్టర్"గా అభివర్ణించారు. రష్యా నుంచి రవాణా అయ్యే ఇంధన ప్రాజెక్టులు, ఆర్థిక సంస్థలు, అక్రమంగా చమురు తరలించే రహస్య నౌకలపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఇరాన్ ఇంధన, ఆయుధ రంగానికి నిధులు అందకుండా గతంలో విధించిన అంక్షలను 2031 వరకు పొడిగించారు.

భారత్‌కు ఎదురయ్యే ముప్పు: ప్రస్తుతం ప్రపంచంలోనే రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న దేశాల్లో చైనా మొదటి స్థానంలో ఉండగా, భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత కూడా భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులు కొనసాగిస్తే.. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ఉత్పత్తులపై ట్రంప్ సర్కార్ ఏకంగా 100% పెనాల్టీ సుంకాలు విధించే ప్రమాదం ఉంది.

కాగా అమెరికా హెచ్చరికలపై భారత ప్రభుత్వం తీవ్రంగా, స్పష్టంగా స్పందించింది. తమ దేశ ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నామని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వివిధ దేశాల నుంచి ఇంధన సరఫరాలను కొనసాగిస్తామని స్పష్టం చేసింది. అమెరికా తీసుకుంటున్న ఇలాంటి చర్యలు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీస్తాయని తాము ముందుగానే వాషింగ్టన్‌ను హెచ్చరించినట్లు న్యూఢిల్లీ పేర్కొంది. ఈ బిల్లు ఆమోదాన్ని గమనించామని, దీనివల్ల ద్వైపాక్షిక సంబంధాలపై, అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై పడే ప్రభావం గురించి గత కొన్ని నెలలుగా అమెరికన్ అధికారులతో జరిగిన చర్చల్లో చాలా స్పష్టంగా వివరించామని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కూడా ఆ ప్రకటనలో ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలోని వాణిజ్య, పారిశ్రామిక సంస్థలతో కలిసి ఈ చట్టంవల్ల కలిగే పరిణామాలను ఎదుర్కొంటామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. తమ భారీ జనాభా, ఆర్థిక వ్యవస్థ అవసరాల దృష్ట్యా సురక్షితమైన, సరసమైన, నమ్మకమైన ఇంధన సరఫరాలు అత్యవసరమని భారత్ తన వైఖరిని తెలియజేసింది.

# చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అస్వస్థత?

**సోషల్ మీడియాలో వైరల్**



చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇటీవల భారత వేదికగా జరిగిన బ్రిక్స్ సదస్సులో ఆయన స్వల్పంగా స్ట్రోక్‌కు గురై స్పృహ తప్పారని, అత్యవసరంగా చైనాకు తరలించారని చైనా డెమోక్రటిక్ పార్టీ చైర్మన్, అసమ్మతి నేత వాంగ్‌జున్ చేసిన ఎక్స్ (ట్విట్టర్) పోస్ట్ ప్రస్తుతం అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తోంది.

ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న చైనా అసమ్మతి నేత వాంగ్ జున్ పోస్ట్ ప్రకారం... బ్రిక్స్ సదస్సులో జిన్‌పింగ్ తీవ్ర అనారోగ్యానికి గురై స్పృహ కోల్పోవడంతో ఆయన్ను ప్రత్యేక విమానంలో వెంటనే చైనాకు తరలించారు. ఎయిర్‌పోర్ట్‌లో ఆయనకు ఎలాంటి అధికారిక స్వాగత ఏర్పాట్లు చేయకుండా నేరుగా హెలికాప్టర్‌లో మిలటరీ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఆసుపత్రి వద్ద సైనిక మార్షల్ లా అమల్లో ఉందో లేదో తెలియదని, త్వరలో జరగాల్సిన అమెరికా పర్యటన నాటికి ఆయన కోలుకుంటారో లేదో అని సందేహం వ్యక్తం చేశారు. భారత్‌లో చికిత్స పొందితే సమాచారం బయటకు వస్తుందనే భయంతోనే ప్రాథమిక వైద్యం అనంతరం చైనాకు తరలించినట్లు వాంగ్ పేర్కొన్నారు. కాగా వాంగ్ జున్ చేసిన ఈ ఆరోపణలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేదు. చైనా ప్రభుత్వం కానీ, భారత విదేశాంగ శాఖ కానీ ఈ వార్తలపై స్పందించలేదు.

బ్రిక్స్ సదస్సులో మోదీ తన ప్రసంగాన్ని ఆపి జిన్‌పింగ్‌ను 'అంతా బాగానే ఉందా?' అని పరామర్శించినట్లు వార్తలు వచ్చినా... సెప్టెంబరు 12న ప్రధాని మోదీతో చైనా అధ్యక్షుడు ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. ఆ మరుసటి రోజు సదస్సులో ప్రసంగించి సాధారణంగానే చైనాకు తిరిగి వెళ్లారు. దీంతో ఈ వార్తల్లో వాస్తవం ఎంత ఉందనేది ప్రశ్నార్థకంగా మారింది.

# ఇరాన్‌పై దాడుల్లో అమెరికా 'యుద్ధ నేరాలు'

**ఐరాస కమిటీ సంచలన నివేదిక**



ఇరాన్‌పై జరిపిన దాడుల సమయంలో అగ్రరాజ్యం అమెరికా యుద్ధ నేరాలకు పాల్పడిందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంస్థ నియమించిన అంతర్జాతీయ నిజ నిర్ధారణ బృందం సంచలన ప్రకటన చేసింది. ఇరాన్‌పై జరిగిన రెండు ప్రధాన దాడుల్లో అమెరికా యుద్ధ నేరాలకు పాల్పడినట్లు ఆధారాలు లభించాయని... ఈ ఘటనల్లో మహిళలు, చిన్నారులు సహా దాదాపు 178 మంది ప్రాణాలు కోల్పోయారని ఆ నివేదిక స్పష్టం చేసింది.

ఆ రెండు విధ్వంసకర ఘటనలు: మినాబ్‌లోని ఒక పాఠశాలపై టోమాహాక్ క్షిపణి విరుచుకుపడ్డ ఘటనలోనే 168 మంది మృతి చెందారని, వారిలో అత్యధికులు చిన్నారులేనని తెలిపింది. లామెర్డ్ నగరంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, నివాస ప్రాంతాలపై జరిగిన వైమానిక దాడిలోనూ భారీగా ప్రాణ నష్టం వాటిల్లింది.

అటు అమెరికా, ఇజ్రాయెల్‌ల దాడులు.. ఇటు ఇరాన్ భద్రతా బలగాల అణచివేత చర్యలతో అక్కడి పౌరులు తీవ్ర భయాందోళన మధ్య చిక్కుకున్నారని నిజ నిర్ధారణ బృందం ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్ ప్రభుత్వం కూడా సొంత ప్రజలపై హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించింది. అయితే లామెర్డ్‌పై జరిగిన దాడికి తాము బాధ్యులం కాదని యూఎస్ సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించడం గమనార్హం.

## కెన్యాలో ముగ్గురు భారతీయుల కిడ్నాప్

*రాయబార కార్యాలయం చొరవతో సురక్షితంగా విడుదల*



కెన్యాలో ఇటీవల పంజాబ్‌కు చెందిన ముగ్గురు భారతీయులు కిడ్నాప్‌నకు గురికావడం తీవ్ర కలకలం రేపింది. నైరోబీలోని భారత రాయబార కార్యాలయం తక్షణం స్పందించి, స్థానిక పోలీసులతో కలసి చేపట్టిన ప్రత్యేక జాయింట్ ఆపరేషన్‌తో బాధితులు సురక్షితంగా విముక్తి పొందారు. అనంతరం వారిని స్వదేశానికి పంపించారు.

పంజాబ్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు ఆగస్టు 5న కెన్యా రాజధాని నైరోబీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగారు. ఎయిర్‌పోర్ట్ వెలుపల ఒక వ్యక్తి వారిని ఆటోలో సమీపంలోని ఓ ఇంటికి తీసుకువెళ్లాడు. అక్కడ వేచి ఉన్న దుండగులు వారిని నిర్బంధించి, బయటివారితో మాట్లాడకుండా అడ్డుకున్నారు. బాధితుల ఆచూకీ లభించకపోవడంతో కిడ్నాప్ కేసు నమోదైంది. భారత రాయబార కార్యాలయం జోక్యంతో కెన్యా 'డైరెక్టరేట్ ఆఫ్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్' అధికారులు రంగంలోకి దిగారు. మానవ అక్రమ రవాణా కోణంలో దర్యాప్తు చేపట్టి ఆరుగురు అనుమానితులను అరెస్టు చేశారు. ఈ ముఠాలో ఒక భారతీయుడు, ఇద్దరు పాకిస్తానీయులు, ఇద్దరు కెన్యా వాసులు ఉన్నారు. స్థానికంగా ఉండే ఒక మైనర్ కూడా వారికి సహకరించినట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. భారత హైకమిషన్ సమయానుకూల చర్యలతో బాధితులు సురక్షితంగా బయటపడటంతో వారి కుటుంబసభ్యులు ఉపశమనం పొందారు.

## బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న విద్యుత్ సంక్షోభం



బంగ్లాదేశ్ మునుపెన్నడూ లేనంత తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశ రాజధాని ఢాకాలోనే 4–5 గంటల కరెంట్ కోతలు నమోదవుతున్నాయి. దేశవ్యాప్తంగా తీవ్ర విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అసమర్థతపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా చేసే ఇండియా కూడా ఇప్పుడు ఆ దేశాన్ని పూర్తిగా ఆదుకునే పరిస్థితులు లేవు. స్థానిక ప్రజలు చాలా మంది తమకు 90వ దశకం నాటి రోజులు గుర్తుకొస్తున్నాయంటున్నారు. కిరోసిన్ దీపాలు వాడే రోజులు మళ్లీ వచ్చాయంటున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3,000 మెగావాట్ల నుంచి 3,500 మెగావాట్ల విద్యుత్ లోటు ఉంది. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలో లోపాలు, ఉత్పత్తికి తగినంత చమురు సరఫరా లేకపోవడం వంటివి బంగ్లాదేశ్లో విద్యుత్ కోతలకు కారణాలుగా చెప్తున్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పరిశ్రమలు కూడా విద్యుత్ కొరతతో నిలిచిపోతున్నాయి. చివరికి ఆస్పత్రుల్లో చికిత్స చేయడానికి రాత్రి పూట కూడా విద్యుత్ సరఫరా ఉండటం లేదు. ఒక ఆస్పత్రిలో టార్చ్‌లైట్ల వెలుగులో నర్సులు వైద్యం చేస్తున్న ఫోటోలు వైరల్‌గా మారాయి.

చైతన్యరథం

# టీ20ల్లో అభిషేక్ సునామీ

## 30 బంతుల్లోనే శతకం



భారత ఓపెనర్ అభిషేక్ శర్మ టీ20ల్లో మరోసారి తన ఉగ్రరూపాన్ని చూపించాడు. అఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న మూడో టీ20లో సునామీలా విరుచుకుపడిన అభిషేక్ 30 బంతుల్లోనే శతకం సాధించాడు. పొట్టి క్రికెట్‌లో భారత్ తరపున వేగవంతమైన సెంచరీతో చరిత్ర సృష్టించాడీ చిచ్చరపిడుగు. అంతర్జాతీయంగా చూస్తే.. మూడో ఫాస్టెస్ట్ సెంచరీ మనోడిదే. 99 వద్ద సింగిల్ తీసి టీ20ల్లో మూడోసారి మూడంకెల స్కోరందుకున్నాడు అభిషేక్. టీ20ల్లో విధ్వంసక ఆటకు కేరాఫైన అభిషేక్ శర్మ మరో మైలురాయి అందుకున్నాడు. నామమాత్రమైన మూడో మ్యాచ్‌లో అఫ్ఘనిస్థాన్ బౌలర్లను ఊచకోత కోస్తూ 16 బంతుల్లోనే యాభై రన్స్ బాదిన అతడు.. మరో 14 బంతుల్లోనే శతకం సాధించాడు. తద్వారా అంతర్జాతీయ టీ20ల్లో మూడో వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు అభిషేక్.

అంతర్జాతీయ టీ20ల్లో వేగవంతమైన సెంచరీ వీరుల జాబితాలో సహిల్ చౌహన్ (ఈస్టోనియా), ముహమ్మద్ ఫహద్ (టర్కీ) భారత ఓపెనర్ కంటే ముందున్నారు. సహిల్ 27 బంతుల్లోనే వంద కొట్టేయగా.. ఫహద్ 29 బంతులు తీసుకున్నాడు. భారత్ తరపున చూస్తే మాత్రం అభిషేక్‌దే అగ్రస్థానం.

# అగార్కర్‌కు పొడిగింపు లేనట్టేనా?

## - రేసులో పార్థివ్, ప్రజ్ఞాన్ ఓజా



భారత క్రికెట్ జట్టు (బీసీసీఐ) చీఫ్ సెలెక్టర్‌గా వ్యవహరిస్తున్న అజిత్ అగార్కర్ పదవీకాలం ఈ ఏడాది అక్టోబరు 4తో ముగియనుంది. దీంతో తదుపరి చీఫ్ సెలెక్టర్ ఎవరనే అంశంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. శుక్రవారం జరిగే బీసీసీఐ వార్షిక సాధారణ సమావేశంలో ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే పొడిగింపులో ఉన్న అగార్కర్‌కు మళ్లీ అవకాశం ఇచ్చే ప్రసక్తే లేదని సమాచారం. రాబోయే వరల్డ్ కప్ టోర్నీకి సరిగ్గా ఏడాది సమయం మాత్రమే ఉండటంతో కొత్త చీఫ్ సెలెక్టర్‌ను ఎంపిక చేయడానికి ఇదే సరైన సమయమని బోర్డు భావిస్తోంది. రాబోయే వెస్టిండీస్ వన్డే సిరీస్‌కు జట్టును ప్రకటించే సమయానికి అగార్కర్ భవిష్యత్తుపై స్పష్టత రానుంది. అగార్కర్ స్థానంలో కొత్త చీఫ్ సెలెక్టర్‌గా ఎవరిని ఎంపిక చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ప్రసుతం మాజీ క్రికెటర్లు పార్థివ్ పటేల్, ప్రజ్ఞాన్ ఓజా పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

ప్రజ్ఞాన్ ఓజా: ప్రస్తుతం సెలక్షన్ కమిటీ మెంబర్‌గా, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా సేవలు అందిస్తున్నారు. ఒడిశాకు చెందిన ఓజా హైదరాబాద్ తరపున క్రికెట్ కెరీర్ ప్రారంభించారు.

పార్థివ్ పటేల్: గుజరాత్‌కు చెందిన పార్థివ్ ఐపీఎల్‌లో వివిధ జట్లకు కోచ్‌గా వ్యవహరించిన అనుభవం కలిగి ఉన్నారు. వార్షిక సమావేశం అనంతరం కొత్త సెలక్షన్ కమిటీ, బోర్డు తీసుకునే నిర్ణయాలపై స్పష్టత రానుంది.



# నమన్, నబీకి పిలుపు

## వెస్టిండీస్‌తో వన్డే, టీ20లకు భారత జట్టు ప్రకటన



ఢిల్లీ: స్వదేశంలో ఈ నెల 27 నుంచి వెస్టిండీస్‌తో జరిగే మూడు వన్డేలు, ఐదు టీ20ల కోసం బీసీసీఐ భారత జట్లను ప్రకటించింది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపునే గాక దేశవాళీల్లోనూ అదరగొట్టిన పంజాబ్ ఆల్‌రౌండర్ నమన్ ధీర్‌తో పాటు జమ్ము కాశ్మీర్ పేసర్ మహ్మద్ నబీకి వన్డే జట్టులో తొలిసారి చోటు దక్కింది. గిల్ సారథ్యంలోని 15 మంది సభ్యుల్లో సీనియర్ క్రికెటర్ రవీంద్ర జడేజా వన్డే టీమ్‌లోకి పునరాగమనం చేయగా యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్‌ను ఆసియా క్రీడల నుంచి తప్పించి వన్డే జట్టులో చేర్చారు. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని టీ20 టీమ్ విషయానికొస్తే ఆసియా క్రీడల్లో పాల్గొనే టీమ్‌లోని యశ్ ఠాకూర్, విప్రాజ్ నిగమ్ స్థానాల్లో మయాంక్, ప్రిన్స్ చోటు దక్కించుకోవడం మినహా మార్పులేమీ లేవు. కాగా గాయంతో ఆసియా క్రీడలకు దూరమైన వరుణ్ చక్రవర్తి స్థానాన్ని బోర్డు విప్రాజ్‌తో భర్తీ చేసింది.

వన్డే జట్టు: గిల్ (కెప్టెన్), రోహిత్, కోహ్లీ, రుతురాజ్, రాహుల్, జురెల్, నితీశ్, జడేజా, కుల్‌దీప్, ప్రసిద్ధ్, బ్రార్, సిరాజ్, నబీ, జైస్వాల్, నమన్.

టీ20 జట్టు: శ్రేయస్ (కెప్టెన్), అభిషేక్, సూర్యవంశీ, ఇషాన్, శాంసన్, తిలక్, దూబే, కుల్‌దీప్, అక్షర్, సుందర్, బిష్ణోయ్, నితీశ్ రెడ్డి, అర్ష్‌దీప్, ప్రిన్స్, మయాంక్ యాదవ్.

# గంగూలీ బయోపిక్ షూటింగ్ ఎఫెక్ట్

## ఇంగ్లాండ్ కౌంటీ క్లబ్‌కు రూ.6 లక్షల జరిమానా

భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ బయోపిక్ షూటింగ్ వల్ల ఇంగ్లాండ్‌కు చెందిన ఒక కౌంటీ క్లబ్ చిక్కుల్లో పడింది. నిబంధనల ఉల్లంఘన కింద లీసెస్టర్‌షైర్ కౌంటీ క్లబ్‌కు దాదాపు రూ.6 లక్షల అపరాధ రుసుముతో పాటు పాయింట్ల పట్టికలో 27 పాయింట్లు కోత విధిస్తూ కౌంటి క్రమశిక్షణ ప్యానెల్ నిర్ణయం తీసుకుంది. గత ఆగస్టు నెలలో లీసెస్టర్‌షైర్, గ్లామోర్గాన్ జట్ల మధ్య కౌంటీ చాంపియన్‌షిప్ డివిజన్-1 మ్యాచ్ జరిగింది. ఇందులో గ్లామోర్గాన్‌పై లీసెస్టర్‌షైర్ 42 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే మ్యాచ్ జరిగిన పిచ్ నాణ్యత అత్యంత దారుణంగా ఉందంటూ ప్యానెల్ 'పూర్' రేటింగ్ ఇచ్చింది. పిచ్‌ను సరిగ్గా సిద్ధం చేయలేకపోవడానికి షూటింగే ప్రధాన కారణమని గ్రౌండ్స్‌మెన్ కాలమ్ లూయిన్ వెల్లడించారు. 'మ్యాచ్‌కు కేవలం నాలుగు రోజుల ముందు షెడ్యూల్‌లో లేని ఓ బాలీవుడ్ సినిమా షూటింగ్ ఇక్కడ జరిగింది. దానివల్ల పిచ్‌ను కవర్ చేయడానికి లేదా సంరక్షణ పనులు చేయడానికి అనుమతి లభించలేదు. దానికి తోడు 35 డిగ్రీల తీవ్రమైన ఎండ, వాతావరణ మార్పులు కూడా పిచ్ దెబ్బతినడానికి కారణమయ్యాయి.' అంటూ ఆ గ్రౌండ్స్‌మెన్ ప్రస్తావించిన బాలీవుడ్ చిత్రం సౌరవ్ గంగూలీ బయోపిక్కేనని క్రికెట్ వర్గాలు ధ్రువీకరించాయి.



ఈ శిక్షపై అప్పీల్ చేసుకోవడానికి లీసెస్టర్‌షైర్ క్లబ్‌కు 10 రోజుల గడువు ఇచ్చారు. ఈ నిర్ణయంపై పునః పరిశీలన చేయాలని కచ్చితంగా రివ్యూ పిటిషన్ వేస్తామని క్లబ్ ప్రతినిధులు వెల్లడించారు.

# ఆసియాడ్ క్రికెట్ ఆరంభం



నిషిన్ (జపాన్): ఆసియా క్రీడలకు వేళైంది. నాలుగేళ్లకోసారి జరిగే ఈ ఖండం ఆటల పోటీలు ఈ నెల 19న అయిచి-నగోయాలో మొదలు కానున్నాయి. అయితే ఆసియాడ్‌లో మహిళల క్రికెట్ టోర్నమెంటుకు ముందుగానే తెరలేచింది. ఎనిమిది జట్లు... భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, చైనా, జపాన్, మలేసియా, థాయ్‌లాండ్ బరిలో దిగుతున్నాయి. టీ20 ఫార్మాట్‌లో నాకౌట్ పద్ధతిన టోర్నీ జరగనుంది. గురు, శుక్రవారాల్లో రోజుకు రెండు చొప్పున క్వార్టర్ ఫైనల్స్ నిర్వహిస్తారు. భారత్-జపాన్ నాలుగో క్వార్టర్ ఫైనల్లో తలపడతాయి. ఈ నెల 20న రెండు సెమీఫైనల్స్ ఉంటాయి. 22న ఫైనల్ జరుగుతుంది. టోర్నమెంట్‌లో ఇరు జట్లు పురోగమిస్తే ఫైనల్లో మాత్రమే తలపడగలవు. ఇరు జట్లు సెమీఫైనల్లోకి అడుగుపెడితే... బంగ్లాదేశ్-చైనా మ్యాచ్ విజేతను భారత్ ఢీకొంటుంది. శ్రీలంక-మలేసియా పోరులో గెలిచిన జట్టుతో పాక్ సెమీస్ ఆడుతుంది.

జపాన్ చేరిన భారత్: డిఫెండింగ్ చాంపియన్ భారత మహిళల జట్టు జపాన్ చేరుకుంది. ఆతిథ్య జపాన్‌తో క్వార్టర్ ఫైనల్ ద్వారా టీమిండియా టోర్నమెంట్‌ను ఆరంభించనుంది. ఇటీవలే ఆసియా కప్ గెలిచిన ఆత్మవిశ్వాసంతో భారత్ ఇక్కడ అడుగుపెట్టింది. అదే జోరును ఆసియాడ్ లోనూ కొనసాగించి మరోసారి పసిడి పతకం సొంతం చేసుకోవాలని హర్మన్‌ప్రీత్ సేన పట్టుదలగా ఉంది.



# పారా షూటర్ల పతకాల పంట

న్యూఢిల్లీ: పారా షూటింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్లు పతకాల పంట పండించారు. దక్షిణ కొరియాలోని చాంగ్వాన్‌లో జరిగిన ఈ మెగా టోర్నీలో ఆర్2 మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ ఎస్‌హెచ్1 ఈవెంట్‌లో మోనా అగర్వాల్, అవని లేఖార, మిల్లీ షా బృందం స్వర్ణ పతకం కొల్లగొట్టింది. ఇదే విభాగం పురుషుల టీమ్ ఈవెంట్‌లో రాకేశ్ నిడగుండి, ఆనంద కృష్ణ, స్వరరీపలతో కూడిన జట్టు రజతం అందుకుంది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో మోనా రజతం, అవని కాంస్యం నెగ్గారు.

# జనవరి 14 నుంచి డబ్ల్యూపీఎల్

న్యూఢిల్లీ: ఐదో ఎడిషన్ మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) షెడ్యూల్ వచ్చేసింది. ఈ లీగ్ వచ్చే ఏడాది జనవరి 14 నుంచి ఫిబ్రవరి 7 వరకు జరగనుంది. ఇక డబ్ల్యూపీఎల్ కోసం క్రికెటర్ల వేలాన్ని ఈ ఏడాది అక్టోబరు 28న కేరళంలోని కొచ్చి వేదికగా నిర్వహించనున్నట్టు బీసీసీఐ ప్రకటించింది. డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే నగరాల గురించి మాత్రం బోర్డు వెల్లడించలేదు. ఇక, ఫ్రాంచైజీలు క్రీడాకారిణులను అట్టిపెట్టుకోవడం లేదా వదిలేయడంపై వివరాలు వెల్లడించేందుకు ఈ నెల 28వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు.




# చైతన్య రథం సినిమా

శుక్రవారం 18 సెప్టెంబరు 2026 X

## చిరు సరసన స్నేహ



మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కాకా'పై టాలీవుడ్‌లో అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన ప్రచార చిత్రాలు, గ్లింప్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టుకి సంబంధించి ఓ క్రేజీ రూమర్ ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. అప్పట్లో అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన ప్రముఖ సీనియర్ నటి స్నేహ.. ఇప్పుడు మెగాస్టార్ సరసన నటించే గోల్డెన్ ఛాన్స్ కొట్టేసినట్టు తెలుస్తోంది. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, 'కాకా' చిత్రంలో స్నేహ చిరంజీవి భార్య పాత్రలో కనిపించనున్నారట. ఈ వార్త నిజమైతే కచ్చితంగా ఇది అభిమానులకు పండగలాంటి వార్తే అవుతుంది. కొన్నేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో స్నేహ మాట్లాడుతూ... తన కెరీర్‌లో మెగాస్టార్ చిరంజీవితో ఒక్కసారైనా స్క్రీన్ షేర్ చేసుకోవాలని, అది తన చిరకాల కోరిక అని మనసులోని మాటను బయటపెట్టారు. ఆనాడు ఆమె పంచుకున్న కల ఇప్పుడు నెరవేరబోతుండటం విశేషం. వివాహం తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి సెకండ్ ఇన్నింగ్స్‌లో చాలా సెలెక్టివ్‌గా మంచి ప్రాజెక్ట్స్ మాత్రమే ఎంచుకుంటున్న స్నేహకు.. ఈ సినిమా ద్వారా తెలుగు తెరపై మరోసారి భారీ రీ ఎంట్రీ లభించినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.




## 'రణబాలి' అక్టోబరు 16న ప్రేక్షకుల ముందుకు...

టాలీవుడ్ పాన్-ఇండియా పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' షూటింగ్ తాజాగా పూర్తయ్యింది. రౌడీ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ భారీ చారిత్రాత్మక చిత్రానికి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ అయినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది.

ఇక సినిమా థియేట్రికల్ విడుదలకు సరిగ్గా 29 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో మేకర్స్ ప్రమోషన్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేశారు. రణబాలి, జయమ్మ మిమ్మల్ని థియేటర్లలో కలవడానికి సరిగ్గా 29 రోజుల్లో సిద్ధమవుతున్నారు అంటూ చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా ఒక ప్రత్యేకమైన పోస్టర్‌ను షేర్ చేసింది. ప్రేక్షకులకు ఒక అద్భుతమైన విజువల్ వండర్, అసాధారణ సినిమా అనుభూతి పంచేందుకు కౌంట్‌డౌన్ అధికారికంగా మొదలైందని... అక్టోబరు 16న దసరా పండుగ కానుకగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అత్యంత వైభవంగా ప్రేక్షకుల ముందుకు రానుందని యూనిట్ వెల్లడించింది. మరోవైపు, ఇటీవల విడుదలైన 'రణబాలి' టీజర్ యూట్యూబ్‌లో నెం.1 స్థానంలో ట్రెండింగ్‌లో నిలవడమే కాకుండా సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది.

## 800లకు పైగా ప్రీమియర్ షోలు

### నాని 'ది ప్యారడైజ్' మూవీకి సరికొత్త రికార్డులు



టాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మోస్ట్ అంటిసిపేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్' చిత్రంపై ట్రేడ్ వర్గాలతోపాటు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెల,నేచురల్‌స్టార్ నాని కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా సినిమా విడుదలకు ముందే సరికొత్త ట్రెండ్‌కు తెరలేపారు. ఈ నెల 23న ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏకంగా 800లకు పైగా భారీ ప్రీమియర్ షోలను ప్రదర్శించేందుకు మేకర్స్ ప్లాన్‌చేస్తున్నారు. ఇప్పటివరకు విడుదలైన ఈ సినిమా ప్రచార చిత్రాలు, టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇందులో నాని ఇప్పటివరకు చూడని సరికొత్త రగ్గడ్, మాస్ లుక్‌లో కనిపించనున్నారు. సెప్టెంబరు 24 నుంచి థియేటర్లలో 'జడల జమాన' అధికారికంగా ప్రారంభం కానుండటంతో నాని అభిమానులు, మాస్ ఆడియెన్స్ ఈ సినిమా కోసం అత్యుత్సాహంతో ఎదురు చూస్తున్నారు. ట్రెండింగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి అదిరిపోయే సంగీతం అందిస్తున్నారు.

## మన ఎదుగుదలను సమాజం ప్రోత్సహించదు

### నటి శోభితా ధూళిపాళ్ల



"మనం ఎదుగుతుంటే పక్కవారు చూడలేరంటా" ఒక ఇన్‌ఫ్లుయెన్సర్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్‌పై సినీ నటి శోభితా ధూళిపాళ్ల స్పందిస్తూ మద్దతు తెలిపారు. "ఈ మాట 100 శాతం నిజం" అంటూ ఎమోజీతో రీట్వీట్ చేసిన ఆమె చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన ప్రారంభ రోజుల్లో తనకు ఎదురైన చేదు అనుభవాలను పంచుకున్నారు.

తన సినీ ప్రయాణ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ శోభితా రాసుకొచ్చిన ముఖ్యాంశాలు: కేవలం 16 ఏళ్ల వయసులోనే బ్యాగులు సర్దుకుని ముంబయికి వచ్చానని, ఈ రంగంలో కచ్చితంగా రాణిస్తాననే నమ్మకం కూడా అప్పట్లో లేకపోయినా ధైర్యంగా అడుగు ముందుకు వేశానని తెలిపారు. మన సమాజంలో కొత్తగా ఏదైనా సాధించాలనుకునే వారిని, ముఖ్యంగా కొత్త రంగంలోకి వచ్చేవారిని త్వరగా ప్రోత్సహించరని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటికే ఆ రంగంలో ఉన్నవారు కొత్తగా వచ్చేవారికి మద్దతు ఇవ్వరని, ఇక అలా నూతన అడుగు వేసేది ఒక మహిళ అయితే వారికి ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులు రెట్టింపు అవుతాయని స్పష్టం చేశారు. అయితే ఇది నాటి పరిస్థితి అని, ప్రస్తుతం వాతావరణంలో మార్పులు వచ్చాయని భావిస్తున్నట్లు శోభితా తెలిపారు. సమాజంలో ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ ముందుకు సాగాలని, ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా నిలబడేంత మానసిక ధైర్యాన్ని పెంచుకోవాలని సూచించారు. 2016లో హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శోభిత.... 'గూఢచారి'లో సమీరాగా మెప్పించారు. ఆ తర్వాత 'మేజర్', 'పొన్నియిన్ సెల్వన్' చిత్రాలతో పాటు వివిధ వెబ్ సిరీస్‌ల్లో నటనకు మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

## నా మొదటి సినిమా కోసం నాన్న వెయిటింగ్

### సీఎం విజయ్ కొడుకు జేసన్

కోలీవుడ్ ప్రముఖ నటుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ వారసుడు జేసన్ సంజయ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథా నాయకుడిగా తెరకెక్కుతున్న 'సిగ్మా' చిత్రంతో ఆయన దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో నిర్మించారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి హైదరాబాద్‌లో ఒక ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. ఈ వేదికగా జేసన్ సంజయ్ మాట్లాడుతూ.. తన సినీ ప్రయాణం గురించి, సినిమాలపై ఉన్న ఆసక్తిని పంచుకున్నారు. తాను కాలేజీలో స్క్రీన్ రైటింగ్, డైరెక్షన్‌పై ప్రత్యేకంగా కోర్సు పూర్తి చేసినట్టు తెలిపారు. సినిమా నిర్మాణంలోని 24 క్రాఫ్ట్స్‌పై అవగాహన పెంచుకున్నానని, ఈ జర్నీలో తన కుటుంబం, ముఖ్యంగా తన తండ్రి విజయ్ అందించిన సపోర్ట్ మరువలేనిదని పేర్కొన్నారు. 'మైఖేల్' చిత్రంలో సందీప్ కిషన్ నటన నచ్చి ఈ ప్రాజెక్ట్ కోసం ఆయన్ను ఎంపిక చేసినట్లు జేసన్ వివరించారు. తాను తెరకెక్కించిన ఈ తొలి సినిమాను థియేటర్లలో చూసేందుకు తన తండ్రి విజయ్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని వెల్లడించారు.

ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు. ఈ సందర్భంగా ఫరియా మాట్లాడుతూ.. 'సిగ్మా' తన మొదటి తమిళ చిత్రమైనప్పటికీ, ఈ సినిమా కోసం తాను స్వయంగా డబ్బింగ్ చెప్పానని తెలిపారు. ఈ సినిమా అందరినీ కచ్చితంగా అలరిస్తుందని హీరో సందీప్ కిషన్ ధీమా వ్యక్తం చేశారు.





## నవంబరు 20న

### 'ఆకాశంలో ఒకతార'

వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ మూవీ 'ఆకాశంలో ఒకతార' సినిమాకు సంబంధించిన విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేశారు. నవంబరు 20న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. ఈ అందమైన సినిమాను ప్రతి ఒక్కరికీ చేరువ చేసేలా టీమ్ భారీస్థాయిలో డిఫరెంట్ స్టైల్ ప్రమోషన్స్ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ సింగిల్ 'చిట్టి చిట్టి చీమ' పాటకు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. నేషనల్ అవార్డు విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్‌కుమార్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ సినిమా నుంచి వచ్చే అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వరుస విజయాలతో దూసుకెళ్తున్న దుల్కర్ సల్మాన్.. దర్శకుడు పవన్ సాధినేని క్రియేటివ్ విజన్‌తో తెరకెక్కుతున్న 'ఆకాశంలో ఒక తార' సినిమాపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థలు ఈ చిత్రాన్ని సమర్పిస్తుండటంతో.. ఈ సినిమా ప్రత్యేకమైన, గుర్తుండిపోయే ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది. తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతోంది.